తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆరోగ్య రంగంపై ప్రభుత్వాల నిర్లక్ష్యం

కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యం రంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తోంది. ఆయుష్‌ను కలుపుకుని ఆరోగ్య రంగానికి 2023-24 బడ్జెట్‌లో రూ.92,803 కోట్లు కేటాయించగా, 2022-23లో రూ.89,251 కోట్లు కేటాయించింది. ముందుటేడాది కంటే రూ.3,552 కోట్లు పెంచినట్లు కన్పించినా, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే కేటాయింపులు రెండు శాతం తగ్గాయి. ఈ ఆరోగ్య ఖర్చులు జిడిపిలో 0.3 శాతం, బడ్జెట్‌లో 2 శాతం కంటే తక్కువుగా ఉన్నాయి. ఈ కేటాయింపుల కోతను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వానికి సామాన్య ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ, బాధ్యత లేదన్నది స్పష్టమవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆ దేశ జిడిపిలో కనీసంగా ఐదు శాతం ఆరోగ్యానికి కేటాయించాలని సూచించింది. కానీ ప్రభుత్వం ఏనాడూ ఆ దిశగా బడ్జెట్ కేటాయించలేదు. 'జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్' (ఎన్‌హెచ్‌ఎమ్‌పి)కు కేటాయింపుల తగ్గుదల పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రభావం చూపుతుంది. మహిళల ఆరోగ్యానికి సంబంధించిన ఇతర కీలక అంశాలను ప్రస్తుత బడ్జెట్‌లో విస్మరించింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన వంటి పథకాలకు 2022-23లో రూ.2,622 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 2023-24లో రూ.2,582 కోట్లకు కుదించింది. అంగన్వాడీ, పోషణ్ వంటి పథకాలకు పరిమితంగా రూ.291 కోట్లు కేటాయించింది. ఈ పథకంలోనే అంగన్వాడీ సేవలు, పోషణ అభియాన్, కౌమార బాలిక పథకం, జాతీయ శిశు సంరక్షణ పథకం వంటి ముఖ్యమైనవి వున్నాయి. ఈ బడ్జెట్‌లో 3.1 శాతానికి తగ్గింది. కోవిడ్ వ్యాక్సిన్లతో పాటు పలు ఆరోగ్య పరిశోధనలను చేపట్టిన ఐసిఎమ్ఆర్‌కు నిధులు తగ్గించింది. 2021-22లో ఐసిఎమ్ఆర్‌కు రూ.2,358 కోట్లు, 2022-23 రూ.2,198 కోట్లు కేటాయించింది. 17 శాతం నిధులు పరిశోధనలపై తగ్గించింది. ఈ ఏడాది కేటాయింపులు రూ.2359 కోట్లు. 2021-22 నాటి కేటాయింపులకు సమానంగా వుంది. కోవిడ్ కాలంలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పిఎమ్‌జెఎవై) పథకం పేద, అణగారిన వర్గ ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడంలో ఘోరంగా విఫలమైంది. బీమా చెల్లింపులలో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2021-22లో పిఎమ్‌జెఎవైకు రూ.6,400 కోట్లు కేటాయించి, రూ.3,115 కోట్లు ఖర్చుపెట్టింది. వాస్తవానికి పిఎమ్‌జెఎవై పథకం కింద 75 శాతం చెల్లింపులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నాయి. ప్రయివేటు ఆస్పత్రులకు ప్రజాధనం దోచిపెట్టే పిఎమ్‌జెఎవై పథకం కంటే, ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరచడానికి ఆ నిధులు వినియోగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. జాతీయ టెలీ మెంటల్ హెల్త్ పథకాన్ని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిధుల సమస్యతో సరిగా నిర్వహించడంలేదు.ప్రభుత్వం ఐసిడిఎస్‌కు చేసిన కేటాయింపులను 2014-15తో పోల్చిచూసినప్పుడు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 'జాతీయ ఆరోగ్య మిషన్'కు రూ.1438 కోట్లు కేటాయింపులు తగ్గాయి. ఎన్‌హెచ్‌ఎమ్‌కు కేటాయింపులు తగ్గడంతో రాష్ట్రాలకు బదిలీ చేసే నిధులు తగ్గనున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఆరోగ్య సేవలు పేద కుటుంబాలకు అందని పరిస్థితి ఏర్పడనుంది. సురక్షిత మాతృత్వం, యూనివర్సల్ టీకా, వివిధ వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలపై నిధుల కోత ప్రభావం పడనుంది.ఆరోగ్య రంగంలో పరిశోధనలకు ప్రాధాన్యత తగ్గుతున్నది. పరిశోధన రంగానికి ఆరోగ్య బడ్జెట్‌లో మూడు శాతం కేటాయించింది. 2020-21లో ఆరోగ్య పరిశోధనల వాస్తవ వ్యయం 3.8 శాతం కాగా, ఈ బడ్జెట్‌లో 3.1 శాతానికి తగ్గింది. కోవిడ్ వ్యాక్సిన్లతో పాటు పలు ఆరోగ్య పరిశోధనలను చేపట్టిన ఐసిఎమ్ఆర్‌కు నిధులు తగ్గించింది. 2021-22లో ఐసిఎమ్ఆర్‌కు రూ.2,358 కోట్లు, 2022-23 రూ.2,198 కోట్లు కేటాయించింది. 17 శాతం నిధులు పరిశోధనలపై తగ్గించింది. ఈ ఏడాది కేటాయింపులు రూ.2359 కోట్లు. 2021-22 నాటి కేటాయింపులకు సమానంగా వుంది. కోవిడ్ కాలంలో ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పిఎమ్‌జెఎవై) పథకం పేద, అణగారిన వర్గ ప్రజలకు ఆరోగ్య సేవలను అందించడంలో ఘోరంగా విఫలమైంది. బీమా చెల్లింపులలో గణనీయమైన తగ్గుదల కనిపించింది. 2021-22లో పిఎమ్‌జెఎవైకు రూ.6,400 కోట్లు కేటాయించి, రూ.3,115 కోట్లు ఖర్చుపెట్టింది. వాస్తవానికి పిఎమ్‌జెఎవై పథకం కింద 75 శాతం చెల్లింపులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నాయి. ప్రయివేటు ఆస్పత్రులకు ప్రజాధనం దోచిపెట్టే పిఎమ్‌జెఎవై పథకం కంటే, ప్రజా ఆరోగ్య వ్యవస్థను పటిష్టపరచడానికి ఆ నిధులు వినియోగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. జాతీయ టెలీ మెంటల్ హెల్త్ పథకాన్ని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమాలు నిధుల సమస్యతో సరిగా నిర్వహించడంలేదు. 2021-22లో రూ.20.46 కోట్లు ఖర్చు చేసింది. మానసిక ఆరోగ్య పథకాలకు ప్రోత్సాహం లేకపోవడంతో టెలీ మెంటల్ హెల్త్ ప్రారంభ లబ్ధి సమాజంలో కొన్ని ఉన్నత వర్గాలకే పరిమితమైంది. ఎన్‌హెచ్‌ఎమ్‌పి ప్రారంభించిన చాలా ఏళ్ల తరువాత కూడా ఈ అంతరం కొనసాగుతున్నది. ఆయుష్మాన్ భారత్ కింద చేసిన కేటాయింపులలో అధిక భాగం ఖర్చు చేయడంలేదు. పబ్లిక్ హెల్త్ కేర్ డెలివరీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తూ, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీకి ప్రాధాన్యత ఇవ్వడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. పెద్ద ఐ.టి కంపెనీలు, వాణిజ్య ఆరోగ్య బీమా కంపెనీలకు ప్రయోజనకరంగా ఈ పథకం వుంది. ఆరోగ్య రంగానికి ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు చూస్తే కోవిడ్ పాఠాల నుంచి గుణపాఠం నేర్చుకున్నట్లు లేదు. ప్రపంచ వ్యాపితంగా అనేక మంది శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు రాబోయే ఆరోగ్య ప్రమాదాలపై పలు హెచ్చరికలు, సూచనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ వైద్యాన్ని మరింత ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ విధానాలు కొనసాగిస్తున్నాయి. మహిళలు, పిల్లల ఆరోగ్య సేవలు, మానసిక ఆరోగ్య పథకాలు, ప్రధాన ఆరోగ్య పరిశోధనా కార్యక్రమాలు కల్గిన ప్రధాన జాతీయ ఆరోగ్య మిషన్ ప్రోగ్రామ్‌ను బలోపేతం చేసే ప్రజారోగ్య వ్యవస్థకు నిధులు పెంచాలి. ఆరోగ్య సంరక్షణ, ప్రజారోగ్య వ్యవస్థను మెరుగుపర్చాలి. అప్పుడే ప్రజలకు మేలు.

# సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**– బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మడిపల్లి సురేష్ గౌడ్**

ఆలేరు టౌన్, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మడిపల్లి సురేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి జరగాలన్న, సంక్షేమం కొనసాగాలన్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆదరించాలన్నారు. నియోజకవర్గాన్ని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్ని విధాల అభివృద్ధి చేశారని, ఇంకా అభివృద్ధి జరగాలంటే సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శంకర్, సొంటెం ప్రవీణ్, చిరాబోయిన నరేష్, సుంకరి బాలయ్య,



రాజభైన భాస్కర్, చిరాబోయిన అనిల్, సొంటెం మధు, సొంటెం సాయి, తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురంలో కాంగ్రెస్ ప్రచారం జోరు షురూ!




పెబ్బేరు, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామంలో రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు సాయిరెడ్డి సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ అధ్యక్షులు చిన్నోడు బాపనపల్లి రమేష్, యువ నాయకులు దారపోగు వెంకటేష్, వీరన్న, ఉపేందర్, దామోదర్, బేరికి లక్ష్మణ్, పెద్దింటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల వేళ ఎన్నికల ప్రచారం జోరుగా సాగిందిఇంటింటికి తిరుగుతూ అధికారంలోకి వస్తే నియోజకవర్గాన్ని మరియు మన గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో వివరిస్తున్నారు. హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. పది సంవత్సరాలు రెండుసార్లు కేసీఆర్‌కి ఓటేశారు. మన గ్రామంలో ఎవరికైనా ఇల్లులు వచ్చాయా ఎవరికైనా కొత్త రేషన్ కార్డు వచ్చయా అని అడిగారు. దోచుకునే వ్యక్తి కావాలా..? ఆలోచన చేయండి అంటూ ప్రజలను ఉద్దేశించి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. ఒక్కసారి ఆలోచించండి ప్రజలారా హస్తం గుర్తుకు ఓటేస్తే మన రంగాపురం గ్రామం అభివృద్ధి చెందుతుంది ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన మళ్లీ వస్తుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగు బీసన్న, గడ్డం శేఖర్, ఆటో బాలస్వామి,గొల్ల ఆషన్న, పిట్ట నాగేంద్రం, వెంకటయ్య, మసీద్ శివ, దేవర్ల బుచ్చన్న, నరసింహ్మ, నాగరాజు, రాముడు, ఊషన్న, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు

**– రాజేంద్రప్రసాద్ యాదవ్**

పెబ్బేరు, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండల రాంపురం గ్రామంలో నేడు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చుతామని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ వచ్చిన వెంటనే అమలు చేయడం జరుగుతుందని ప్రజలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడి మెగా రెడ్డి గెలిపించలని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాంపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కాశన్న, శేఖర్ రెడ్డి, మన్యం, భగవంతు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షో కు తరలిన బిఆర్ఎస్ నాయకులు





ఆలేరు టౌన్, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ రోడ్ షో ను నిర్వహించారు. ఈ రోడ్ షో కు వివిధ గ్రామాల సర్పంచులు ఐక్క రాంప్రసాద్, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, వడ్ల నవ్య శోభన్ బాబు, మాజీ సర్పంచ్ చిరాబోయిన మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, కరికే మల్లేష్ నాయకులు కందుల రామన్, మామిడాల నరసింహులు, అరె మల్లేష్ గౌడ్, బైరి కాలేందర్ గౌడ్, బాసెట్టి రాజు, పరిదే సంతోష్, ఆరె పాండు గౌడ్, రాజబోయన కొండల్ కరికే మల్లేష్, మడిపల్లి సురేష్ గౌడ్, సొంటెం ప్రవీణ్, నిమ్మల శంకర్, చిరబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణలు రజకుల ఆత్మీయ సమ్మేళన పాల్గొన్న పిల్లుట్ల రఘు


**– "బీసీలందరూ ఐక్యతతో నా విజయానికి కృషి చేయాలి"**

నేరేడుచర్ల, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): హుజూర్ నగర్ నియోజకవర్గం ఆల్ ఇండియన్ ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పిల్లుట్ల రఘు ప్రచారంలో దూసుకు వెళ్తున్న ఎన్నికల భాగంలో ప్రతిరోజు కులాల వారిగా ఆత్మీయ సమ్మేళన నిర్వహిస్తూ నాయి బ్రాహ్మణ రజకుల వారి స్థితిగతులు సంక్షేమం విశ్లేషణ తెలుసుకొని రాబోయే రోజుల్లో మీకు సంక్షేమానికి కృషి చేస్తానంటూ, ఆత్మీయ సమ్మేళనం పాల్గొని వారి యొక్క పిల్లుట్ల రఘు మాట్లాడుతూ తమ ఓజోన్ ఫౌండేషన్ ద్వారా గత మూడు సంవత్సరాల నుంచి విద్యా వైద్యం మరియు బడుగు బలహీన వర్గాల అన్ని వర్గాల ప్రజలకు తన ఫౌండేషన్ ద్వారా



సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ హైదరాబాదులో ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక కార్యక్రమంలో నిర్వహించారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలందరూ ఐక్యతతో నా విజయానికి కృషి చేయాలని కోరారు

# ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ పార్టీ



పెబ్బేరు, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): ఈ నెల 30 వ తారీకున జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో వనపర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపు కాయమని మాజీ ఎంపీపీ సుజాత రాజశేఖర్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలోకి తీసుకెళ్ళి వివరిస్తూ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అయన కోరారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కేవలం
సింగిరెడ్డి కె సాధ్యమని గతంలో కంటే ఈ పది సంవత్సరాలనుండి నేటి వరకు మార్పు ప్రజలకు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది. ప్రజలు మరో సారి అత్యధిక భారీ మెజారిటీతో గెలుపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుజాత రాజశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వాసుదేవ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి బుచ్చన్న, పెద్దింటి సంజీవులు, గోవిందు, బంగారం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**– గుండ్లగూడెం బిఆర్ఎస్ యువజన నాయకులు**


ఆలేరు, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): గుండ్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన సీనియర్ నాయకులు మేకల నరేష్ గౌడ్, యువజన నాయకులు గొల్లపల్లి ప్రసాద్, బ్రహ్మచారిలు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఆలేరులో ఐలన్న గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్, మండల యూత్ ఉపాధ్యక్షులు శివ నాయక్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు చెక్కిళ్ల ప్రశాంత్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి రాజు, మిట్టపల్లి సాయిలు, కేతావత్ గంగ నాయక్, క్రాంతి నాయక్, చెక్కిల క్రాంతి, భీమగాని సంపత్, కోల సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మేఘారెడ్డి విజయం కోసం గౌడ సంఘాల జేఏసీ విస్తృతంగా ప్రచారం



పెబ్బేరు, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా జేఏసీ చైర్మన్ ఎస్.రామన్ గౌడ నాయకత్వంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుడా మేఘారెడ్డి విజయం కోసం పెబ్బేరు మండలం లో సుగుర్, బుడిదపాడు, ఈర్లధినే, పెంచకలపడు, బుణ్యదిపురం, రంగపురం గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గౌడ కులస్తులకు మరియ ఈత వనలలో గీతకార్మికులను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి కి తమరి అమూల్యమైన ఓటు ను వేయవలసిందిగా అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌడసంఘాల జేఏసీ చైర్మన్ ఎస్.రామన్ గౌడ్, సంఘం నాయకులు కే. మోహన్ గౌడ్, అల్వల సాయి గౌడ్, భాస్కర్ గౌడ్, గీతకార్మికులు పాల్గొన్నారు.

# అమెరికాతో 'అణు' ఒప్పందం సస్పెండ్ చేసిన రష్యా



మాస్కో : ఉక్రెయిన్‌లో అమెరికా అధ్యక్షులు జోరు బైడెన్ అనూహ్య పర్యటన నేపథ్యంలో రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ కీలక ప్రకటన చేశారు. అణ్వాయుధాల నియంత్రణకు సంబంధించి అమెరికాతో చివరి ఒప్పందం (న్యూస్టార్ట్)లో తమ భాగస్వామ్యాన్ని సస్పెన్షన్ చేస్తున్నట్లు పుతిన్ స్పీష్టీకరించారు. రష్యా ప్రజానీకాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలు చేస్తే తాము కూడా పరీక్షలు పునరుద్ధరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇదే జరిగితే ప్రచ్ఛన్న యుద్ధం కాలం నుంచి అణ్వాయుధాల పరీక్షలపై ఉన్న నిషేదానికి తెరదించినట్లు అవుతుంది. ఉక్రెయిన్‌లో రష్యా ఒటమే తమ లక్ష్యమని అమెరికా, నాటో కూటమి దేశాలు బహిరంగంగా ప్రకటిస్తున్నాయని, అందుకనే తాము 'న్యూ స్టార్ట్' బాధ్యత నుంచి తప్పుకోవాలని రష్యా నిర్ణయించిందని పుతిన్ వివరించారు. 'వాళ్లు (అమెరికా, నాటో దేశాలు) వ్యూహాత్మకంగా ఓడించాలని చూస్తున్నారు. అదే సమయంలో అణు సౌకర్యాలను అందుకోవాలనీ ఆరాటపడుతున్నారు' అని ఆయన చెప్పారు. రష్యా అణు స్థావరాల్లో తనిఖీలను పునరుద్ధరించాలని అమెరికా ఒకవైపు ఒత్తిడి చేస్తోందని, మరోవైపు అణు సామర్థ్య వ్యూహాత్మక బాంబర్లు ఉన్న రష్యా వైమానిక స్థావరాలు లక్ష్యం చేసుకొని ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు నాటో కూటమి దేశాలు సహకరిస్తున్నాయని విమర్శించారు.

# ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన వార్తాపత్రికపై బంగ్లాదేశ్ నిషేధం

ఢాకా : వార్తాపత్రిక నిబంధనలను ఉల్లంఘించారంటూ ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రముఖ పత్రిక 'దైనిక్ దిన్‌కాల్'పై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మానసపుత్రిక ముద్రణ నిలిచిపోయిందని స్థానిక మీడియా తెలిపింది. ప్రభుత్వ ఆంక్షలతో వందలాది మంది జర్నలిస్టులు, ప్రెస్ కార్మికులతో మూడు దశాబ్దాలుగా నడుస్తున్న పత్రిక మూగపోయిందని పేర్కొంది.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం

- రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయండి
- నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలి
- నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడనే
- ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజు యాచారం మండలం మంతన్ గౌరెల్లి, కేసీ తాండ (బాను తాండ,మిసాల్ తాండ, నుర్వవత్ తాండ),మాల్, నల్లవెల్లి, తమలోనిగూడెం, చింతపట్ల, మొండి గౌరెల్లి గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో నిర్వహించి గ్రామాల చౌరస్తాలలో ప్రసంగించారు. మంచిరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రతీ గ్రామాలలో, యువకులు డప్పు దరువులతో పూల మాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీ తోనే



సాధ్యం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్ పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మళ్ళీ భారీ మెజారిటీతో గులాబీ జెండా ను ఎగురవేయబోతున్నాం అని ఆయన తెలిపారు. అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయండి అని ఆయన తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి తాండ నాకు తెలుసు అని ఇట్టి నియోజకవర్గ ప్రజలకు ఇంకా ఏమి అభివృద్ధి పనులు చేయాలో ముందే పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం మీద పట్టు లేని నాయకుల మాటలు నమ్మవద్దని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన పిలుపునిచ్చారు. నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడానే అని ఆయన అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధి కోసం మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో జెడ్పిటిసి చిన్నోల జంగమ్మ యాదయ్య, మండల అద్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, వివిధ గ్రామాల అద్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# మంచిరెడ్డి కాదు ముంచేరెడ్డి మల్ రెడ్డి ది ముగిసిన చరిత్ర

- నోముల దయానంద్ గౌడ్
- వాడ వాడలా బిజెపికి బ్రహ్మరథం
- దయానంద్ గౌడ్ గెలుపు ఖాయమే సాధు శ్రీనివాస్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పెద్ద అంబర్పెట్ మునిసిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ 20 ఏళ్లక్రితం మల్ రెడ్డి రంగారెడ్డిని చూసిన వాళ్లే కాంగ్రెస్ కి ఓటు వేయరని, మల్ రెడ్డి రంగారెడ్డిది ఇబ్రహీంపట్నం లో ముగిన చరిత్ర అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ ఏజెంట్లు ఉన్నారని, సగం మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు కేసీఆర్ ఫండింగ్ చేస్తున్నారని అన్నారు. కిషన్ రెడ్డి ఇంటిపేరు మాత్రమే మంచిరెడ్డి అని, అతను ముంచేరెడ్డి అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే వందల ఎకరాల భూములు కబ్జాపెట్టాడని అన్నారు. ఇటువంటి నేతలను మళ్ళీ మనం ఎన్నుకుంటే ఇబ్రహీంపట్నం మరో శతాబ్దకాలం వెనక్కి వెళ్తుందని అన్నారు. మోడీ సంక్షేమ పాలన మన రాష్ట్రంలో కావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని దానికోసం మనం బిజెపికి ఓటువేసి బారి మెజారిటీతో బీజేపీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం పెద్ద అంబర్పెట్ మునిసిపాలిటీ అధ్యక్షులు సాధు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడ కనీసం డ్రైనేజీ ఔట్ లెట్ లేదు, ఐదేళ్ల కింద ఎన్నికల సమయంలో చేస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటికీ దిక్కులేదు అన్నారు. మళ్ళీ అదే హామీతో మళ్ళీ ఓట్లకోసం వస్తున్నారు బీఆరెస్ నేతలు చేస్తామని హామీ ఇచ్చిన మంచిరెడ్డి ఇప్పటికి పత్తా లేదని విమర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, ఎన్.యాదగిరి రెడ్డి, అర్జున్ రెడ్డి, అంజయ్య యాదవ్, తట్టిఅన్నారం కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా స్పోక్స్ పర్సన్ బాల్ రెడ్డి, కార్యదర్శి ఘంటా ప్రభాకర్ రెడ్డి, షకీల్ మీర్జా, రాజిరెడ్డి, మధు గౌడ్, జగదీశ్ గౌడ్, పిల్లి శ్రీనివాస్ యాదవ్, సురుకంటి రామ్ రెడ్డి, తల్లోజు కృష్ణమాచారి, పాండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దరిద్రానికి నేస్తం హస్తము

- అభివృద్ధిని వివరిస్తూ.. ప్రజలను అప్రమత్తం చేస్తూ
- సూటిగా సూస్పష్టంగా ఆకట్టుకున్న ప్రసంగాలు
- యాదగిరిగుట్ట రోడు షో లో మంత్రి కేటీఆర్





యాదగిరిగుట్ట, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): దరిద్రానికి నేస్తం హస్తం పార్టీ అని పార్టీకి అవకాశం ఇస్తే మళ్లీ మన బతుకులు ఆగమయి తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ అన్నారు. కటిక చీకట్ల కాంగ్రెస్ కావాల్నా 24 గంటలు ఇచ్చే బీఆర్ఎస్ కావాల్నా అని ప్రజలే ఆలోచించాలని సూచించారు. ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా సోమవారం యాదగిరిగుట్ట లో నిర్వహించిన రోడ్ షో నిర్వహించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నెటి వరకు 50 ఏండ్ల పాటు ఏలిన కాంగ్రెస్ పార్టీ చేసిన మేలేంటో ప్రజలే ఆలోచించాలన్నారు. 2014లో యాదగిరిగుట్ట ఎట్లా వుండే ఇప్పుడు ఎట్లా ఉంది గుట్ట అద్భుతంగా పునర్నిర్మాణం అయిందని, ప్రపంచంలో అద్భుత కొట్టడాల్లో యాదాద్రికి గ్రీన్ ఫీల్డ్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. తొమ్మిదిన్నర ఏండ్లలో చేసిన అభివృద్ధిని మీ కల్లా ముందుర ఉంది, కాంగ్రెస్ హయాంలో3 గంటల కరెంటు దిక్కు లేదని తెలంగాణలో వ్యవసాయానికి కరెంటు ఇస్తలేరని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రేవంత్ రెడ్డి అంటున్నారని ఆలేరు నియోజకవర్గం లోని ఏ గ్రామానికి అయినా పోయి కరెంటు వైర్లు



పట్టుకోండి అప్పుడు తెలుస్తుంది. 24 గంటల కరెంటు ఇస్తున్నది లేనిది అని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చింది ఉచిత కరెంటు కాదని ఉత్త కరెంట్ అని కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక సాగునీటికి తాగు నీటికి ఇబ్బంది లేదని, వ్యవసాయ రంగంలో దేశంలో మొదటి స్థానానికి వచ్చిందని, డిసెంబర్ 3 తర్వాత ఆలేరు రెవెన్యూ డివిజన్, రఘు నాధపురం ,మాదాపురం మండలాల ఏర్పాటు చేస్తామని గుట్ట పైకి ఆటోలో అనుమతిస్తామని,కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని, సౌభాగ్య లక్ష్మి కింద మహిళలకు 3000 రూపా యలు, గ్యాస్ సిలిండర్ ధర 400, తెల్ల రేషన్ కార్డు ఉన్న అందరికీ 5 లక్షల బీమా, రైతుబంధు సాయం 16 వేలు, ఆసరా పింఛన్లు 5వేలకు పెంచుతున్నట్లు తెలిపారు.అసైన్డ్ భూములకు సంపూర్ణ యాజమాన్య హక్కు కల్పిస్తామని, ఈ పనులన్నీ కావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గొంగిడి సునీత మహేందర్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అందులో భాగంగా రాజాపేట నుండి మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీ రాజాపేట నుండి యాదగిరిగుట్ట కేటీఆర్ రోడ్ షోకు భారీగా తరలి వెళ్లారు.

# కల్వకుంట్ల కారా?నాలో తెలంగాణ బందీ అయింది

- స్వతంత్ర అభ్యర్థి కందడి మణిపాల్ రెడ్డి
- ఆలేరు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి సంకెళ్లతో వినూత్న ప్రచారం.!
- కెసిఆర్ కుటుంబ పాలన నుంచి ప్రజలను విముక్తులను చేయాలి.
- స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కందాడి మణిపాల్ రెడ్డి







భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): కల్వకుంట్ల కారా?నాలో తెలంగాణ బందీ అయింది అని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కందాడి మణిపాల్ రెడ్డి అన్నారు. మోటకొండూర్ మండల కేంద్రంలో కందడి మణిపాల్ రెడ్డి వినూత్న ప్రచారానికి తెరలేపారు. కేసీఆర్ పాలనలో ధరల పెరుగుదలతో అబద్ధాల హామీలతో ధరణి మోసాలతో రైతులను విద్య వైద్యం ఉపాది ఉద్యోగాలు కల్పించక యువతను మద్యం మత్తులో పడేసి ప్రజలకు బానిస సంకెళ్లు వేసిన ఘనత కేసిఆర్ కు దక్కిందని కెసిఆర్ కుటుంబ పాలన నుంచి ప్రజల బానిస సంకెళ్ల నుండి విముక్తి చేయాలంటే మీ దగ్గర ఉన్న ఓటుతోటే సమాధానం చెప్పాలని ప్రజల బానిస సంకెళ్లు నుండి విముక్తులను చేయాలని పిలుపునిస్తూ మండల కేంద్రంలో సంకెళ్లతో ప్రచారం నిర్వహించారు. కందాడి మణిపాల్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి జరిగిన ప్రాంతాలు 4 నాలుగు ప్రాంతాలేనని కెసిఆర్ కేటీఆర్" హరీష్ రావు కవిత గెలిచిన స్థానాలే తప్ప రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో కూడా అభివృద్ధి చెందలేదని తెలిపారు. ఆలేరులో ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనని అన్నారు కందడి మణిపాల్ రెడ్డి ప్రజలు ఆలోచించాలి. డబ్బుకు మద్యానికి ఓట్లు వేయకుండా మీకోసం పనిచేసే నన్ను గెలిపించండి మైకు గుర్తుకు ఓటు వేయండి ఆలేరు అభివృద్ధి అంటే ఏంటో నేను చూపిస్తానని తెలిపారు కందాడి మణిపాల్ రెడ్డి అన్నారు.




# మోదికి ప్రజలకు మధ్య కేసీఆర్, కేటీఆర్ అడ్డంగా ఉండి అన్ని నిధులను తమ స్వాంతనికీ వాడుకుంటున్నారు

- అధికారంలోకి రాగానే ఒకలక్ష ఉద్యోగాలు
- గడచిన 14 సంవత్సరాల లో ఒక్కసారైనా మీ గ్రామానికి వచ్చాడా







– రాజన్న సిరిసిల్లా ప్రతినిధి నవంబర్ 20 (తీన్మార్ న్యూస్) ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లి, అవునూర్గూడెం వివిధ గ్రామలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న రాణి రుద్రమ అనంతరం ఆమె మాట్లాడుతూ గడచిన14 సంవత్సరాల లో అజయ్ రావ్ అలియాస్ కేటీఆర్ ఒక్కసారికుడా తుర్కపల్లి గ్రామానికే కాకుండహౌ మండలంలో ఏ ఒక్క గ్రామానికి కూడా రాలేదనిహౌచాలా గ్రామాలు ఎలాంటి అభివృద్ధి కూడా నోచుకోలేదని గృహలక్ష్మి కి డబ్బులు అడుగుతున్నారని గతంలోనూ రైతు భీమ కొరకు స్థానిక నాయకులు 50000/- రూపాయలు ఒక్కో లబ్ధిదారుని దగ్గరహౌతీసుకొని సిఎమ్ రిలీఫ్ ఫండ్,హౌఆసరా పెన్షన్లు వరకు ఎంతో కొంత కమీషన్ తీసుకొని ప్రజలను మోసంచేశారని, కొత్త రేషన్ కార్డులు,డబుల్ బెడ్ రూమ్,దళిత బంధు, బీసీ బందు, ఉద్యోగాలు, గ్రామానికి ఒక్కటి కూడా అమలు చెయ్యలేదని ప్రశ్నించారు. కేటీఆర్ ను ప్రశ్నిస్తూ మీ అయ్యా కేసీఆర్ ఒక్క సంవత్సరం లొనే అంత పెద్ద ఫామ్ హౌస్ కట్టుకున్నాడు కానీ



పేదలకు మాత్రం గడచిన 9 సంవత్సరాలలోహౌఎందుకు కట్టలేదు అని అలాగే కేటీఆర్ ఎలాహౌ బ్రతుకుతున్నారో సిరిసిల్ల ప్రజలు అట్లా బ్రతుకుతున్నారని గప్పాలు కొట్టిహౌచెప్పుకుంటున్నాడని అన్నారు. సిరిసిల్ల ని ఒక మాఫియా అడ్డాగా మర్చి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నాడని మండిపడ్డారు. రైతులకు ఒక లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చెయ్యని కేటీఆర్ సిరిసిల్ల ను అభివృద్ధి రంగంలో నడుపిస్తునని గొప్పలు చెప్పుకుంటున్నాడని విమర్శించారు. ఆయన అభివృద్ధి ఏందో చెప్పాలని ఐటీ మంత్రిగా ఉండి సిరిసిల్లకు ఎన్ని ఐటీ కంపెనీలు తెచ్చారో చెప్పాలని, ఇంటింటికి రేషన్ బియ్యం, ఇంటింటికి బాత్రూమ్, రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, గ్రామ పంచాయతీ మెయింటైనెన్స్, హరితహారం, ఉపాధి హామీ, స్మశాన వాటికలు, వడ్ల కల్లలు, ముద్ర లోన్స్, రైతులకు పండించే పంట పత్తి, వరి, ఎన్నో పథకలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రజలను మోసం చేస్తూ, మళ్ల ఓట్లు కావలని వస్తున్న కేటీఆర్ ని ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. ఎలాంటి అక్రమర్కు లను తరిమి కొట్టాలంటే బీజేపీ తో సాధ్యమైతుందని అన్నారు. ఈసారి బీజేపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఓటేసి గెలిపించాలని, బీజేపీ రాణి రుద్రమ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపిటిసి సౌళ్ల లలిత, నాయకులు సౌళ్ల క్రాంతి, బాల్ రెడ్డి, సత్యంరెడ్డి, నవీన్, మహేష్, మహిళలు గ్రామస్థులు పెద్ద ఎత్తున,తదితరులు పాల్గొన్నారు.

# తురకగూడెం గ్రామ కాంగ్రెస్ ఎస్సి సెల్

## అధ్యక్షుడిగా కొమ్ము ప్రభాకర్ రావు





పాలేరు ప్రతినిధి, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): తురకగూడెం గ్రామ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా కొమ్ము ప్రభాకర్ రావు ను నియమిస్తూ కాంగ్రెస్ నాయకుడు పిడమర్తి రవి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ రావు నియామక పత్రం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాలేరులో పొంగులేటి శ్రీనివాసరెడ్డినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎస్సిలు తరతరాల నుండి కాంగ్రెస్ పార్టీతో కలిసి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాన బలం ఎస్సిలే అన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలేరులో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది, అటు తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రి అయ్యే అవకాశం ఉందని, అయన గెలుపు కోసం మరింత కృషి చేయాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ మల్లెబోయిన పిట్టయ్య, సంపంగి రాంమూర్తి, కొమ్ము అనిల్, సంపంగి గబ్బర్ సింగ్, సంపంగి సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారపార్టీకి అనుకూలంగా ఉంటే ఎన్నికల నియమావళి వర్తించదా....?

- బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులు..
- నియమావళిని ఉల్లంగిస్తూ పార్టీ తరుపున ప్రచారంలో పాల్గొంటున్నా ఉపాధిహామీ ఫిల్డ్ అసిస్టెంట్ లు
- వేడుక చూస్తున్నా ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు





రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): ఎన్నికలను స్వేచ్ఛ వాతావరణం ప్రశాంతంగా జరుపుకోవాల్సింది పోయి అను నిత్యం బెదిరింపులకు, దౌర్జన్యానికి దిగుతున్న సంఘటనలు రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లి గ్రామంలో జరిగింది వివరాలలోకి వెళితే రైతుబందు, గృహలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, పెన్షన్ దారుల యొక్క వివరాలను సేకరించి కులాల ప్రాతిపదికన టార్గెట్ చేస్తూ మీరు పాలానా లబ్ది పొందారు కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ కి ఓటువెయ్యలని అలాగే ప్రచారంలో రోజు పాల్గొనలని రాత్రి వేళలో సమావేశం ఏర్పాటు చేసిహౌ బీఆర్ఎస్ పార్టీకే ఓటు వెయ్యలని చెప్పాలనిహౌ లేదంటే ఏమి చెయ్యాలో మాకు తెలుసని ఆ పార్టీ నాయకులు హుకుంజారి చేసి ఓటర్లను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఓటర్లను ప్రలోభపెడుతూ ఉపాధిహామీ ఫిల్డ్ అసిస్టెంట్హౌ ప్రచారం చేస్తున్నారని అతనిపై చర్య తీసుకోవాలని, కొందరు గ్రామస్థులు విద్యావంతులు పత్రిక ముఖానికి తెలిపినారు అలాగే బీఆర్ఎస్ నాయకులను మేమెందుకు ప్రచారానికి రావాలి మీకు ఓటు ఎందుకు వేయ్యలి మాకు ఇంకా బిల్లులు రాలేవు వాళ్ళ స్వంత డబ్బులు ఏమైనా ఇచ్చారా అని నిలదిస్తే అక్కడినుంచి జారుకున్నా వైనం ఇండియన్ పినల్ కోడ్ మరియు ఎన్నికల నియమావళి ప్రకారమే ప్రచారం చెయ్యాల్సింది పోయి కోడ్ ఉల్లంఘనలకుహౌ పాల్పడుతున్నారు కావున ఇకనైనా ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు, జిల్లా కలెక్టర్ గార్లు స్పందించి వెంటనే ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ కాషోల్లా దుర్గాప్రసాద్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దళితులను చిన్న చూపు చూసిన కాంగ్రెస్ రెడ్లు

- దళిత సీనియారిటి నాయకులను గుర్తించని కాంగ్రెస్ హైకమెండ్
- మనసులో ని భాధను మీడియా ముందు వివరణ
- కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనుముల పురి రవిబాబు



సూర్యాపేట, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): దళితులను చిన్న చూపు చూసిన కాంగ్రెస్ రెడ్లు దళిత సీనియారిటి నాయకులను గుర్తించని కాంగ్రెస్ హైకమెండ్ అని తన మనసులో ని భాధను మీడియా ముందు వివరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనుములపురి రవి బాబు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా నాన్న అనుముల పూరి పరంధాములు సూర్యాపేట ఎమ్మెల్యేగా పనిచేసిన అప్పటినుంచి నేను కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నాను. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సన్నిహితుడిగా పేరు సంపాదించానని తెలిపారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడానికి కంకణం కట్టుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని చంద్రబాబుకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్టీలో పనిచేసే వ్యక్తులకు సరియైన గుర్తింపు లేదని, తుంగతుర్తిలో గుడిపాటి నరసయ్య, ప్రీతం లకు టికెట్లు ఇవ్వకుండా మందుల సామెల్ కు టికెట్ ఎందుకు ఇచ్చారని, సామేలు కోమటిరెడ్డి బినామీలు అని తెలిపారు. మందుల సామేలు ను అడ్డం పెట్టుకొని తుంగతుర్తిలో ఇసుక దందా చేయడానికి కోమటిరెడ్డి బ్రదర్స్ కుయుక్తులు పన్నుతున్నారని ఆరోపించారు. సూర్యాపేటలో డిసిసి అధ్యక్షులు, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కలిసి ఇంతవరకు మాట్లాడలేదని దళితులంటే వారికి చిన్న చూపు అని విమర్శించారు. సూర్యాపేటలో బడుగు బలహీన వర్గాలు ఏకమై దొరల పెత్తనానికి వ్యతిరేకంగా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. తన భవిష్యత్ కార్యాచరణ త్వరలోనే వెల్లడిస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతారా లేదా రాజీనామా చేసి ఇతర పార్టీలో చేరుతారా అన్నది తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో పంగ రైతు కాంగ్రెస్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రెక్క సంజీవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు, కే.రాజేష్, జలీల్ సమ్మధ్, నామ రాకేష్, విజయ్ భాస్కర్, నిధి కుమార్ వద్దే రాజు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు, కే.రాజేష్, జలీల్ సమ్మధ్, నామ రాకేష్, విజయ్ భాస్కర్, నిధి కుమార్ వద్దే రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ

- బిఆర్ఎస్ వాళ్లు గ్లోబల్ ప్రచారాలు మానుకోండి
- వ్యక్తిగత తగాదాను పార్టీకి అంటగడుతున్నారు
- మంత్రి ఓటమికి, భయపడి దుష్ప్రచారం
- కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు
- రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా



సూర్యాపేట, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గటికల్ గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి వ్యక్తిగత కారణాలతోటి దాడి చేస్తే ఆ విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి అంటగట్టడం శోచనీయమన్నారు. దామోదర్ రెడ్డి 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా ఉన్నాడని అతనిపై అభండాలు, అబూత కల్పనలు చేసినంత మాత్రాన సూర్యాపేట ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. ఓడిపోతా మని భయంతో బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి గ్లోబల్ ప్రచారా నికి దిగుతున్నారని ఇలాంటి ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠంచెప్తారని వారు హెచ్చరించారు. ఇన్ని రోజులు మంత్రి వట్టే జానయ్య యాదవ్ కు డీసీఎంఎస్ పదవి ఇచ్చి అతనిపై వచ్చిన ఆరోపణలకు, మంత్రి కారకుడు కాదా! అని ప్రశ్నించారు. వట్టే జానయ్య యాదవ్ అక్రమ సంపాదనలో మంత్రికి వాటా లేదా, ఐకెపి కేంద్రాల వద్ద లక్షల వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని, ఏ మిల్లర్ ను అడిగిన ఈ విషయం చెప్తారని తెలిపారు. దామోదర్ రెడ్డి పరిపాలన కాలంలో ఎలాంటి ఘర్షణ వాతావరణకు తావివ్వకుండా పరిపాలన చేసిన ఘనత దామోదర్‌రెడ్డిది అని కొనియాడారు. వేలకోట్ల రూపాయలు అభివృద్ధి చేసినానంటున్న మంత్రి, అభివృద్ధి ముసుగులో అవినీతి చేయలేదా! అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, గోపగాని గిరి, కుందమల్ల శేఖర్, పోలగాని బాలు గౌడ్, ఎస్సీ సెల్ టౌన్ ఇన్చార్జి డిఆర్, రెబల్ శ్రీను, నాగులవాసు, జితేందర్, సాయి నేత, కమ్రుద్దీన్, పాల్గొన్నారు.


# నిత్యం పోలీస్ పహారాలో వుండే నాయకుడు కావాలా....?

- స్థానికంగా ఉన్న నాయకులకు ఓటువేసి గెలిపించాలి.





రాజన్న సిరిసిల్లా ప్రతినిధి, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్, హరిదాస్ నగర్ గ్రామాలలో అధిక మొత్తంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు గ్రామంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలను వివరిస్తూ రానున్న ఎన్నికలలో మన స్థానిక నాయకుడు ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామ నికి చెందిన కేకే మహేందర్ రెడ్డి ఫోన్ చేస్తే స్పందించి కనిపిస్తే పలకరిస్తాడని, అలాంటి నాయకుడు కావాలే తప్ప నిత్యం పోలీస్ పహారాలో ఉండే నాయకుడు కాకూడదని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ఊరిలో 80 శాతం దళితులు ఉన్నా కూడా ఏఒక్కరికి కూడా దళిత బంధు ఇవ్వలేదని అలాగే ఒక్కరికి కూడా మూడెకరాల భూమి ఇవ్వలేదని, ఎలాంటి



ప్రభుత్వ పథకాలు అందలేదని తుర్కపల్లికి గడచిన10 సంవత్సరాలలో ఇంతవరకు ఒక్కసారి కూడా రాలేదనిహౌ అటువంటి వ్యక్తులకు మనం ఓటేందుకు వేయాలని నిత్యం మన ఊరు నుంచి తిరిగే నాయకులకు ఓటు వేసి గెలిపించుకుంటే మనకు ఎలాంటి అవసరాలు ఉన్న తక్షణమే స్పందించి అన్ని సమస్యలను తీర్చే నాయకుడు కావాలని అలాంటి వ్యక్తి కేవలం కేకే మహేందర్ రెడ్డి మాత్రమే అని పోలింగ్ తేదీ నవంబర్ 30 వ తేదీనాడు చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కర్రోళ్ల దేవయ్య, నర్సయ్య, శివ్వని రాజేంద్రప్రసాద్, ఎల్లయ్య, కర్రోళ్ల అజయ్, రాజయ్య, బాలయ్య, ఎల్లయ్య, బాలకృష్ణ, బాబుక్రిష్ణ, తిరుపతి గౌడ్, శేఖర్ గౌడ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల కొరకు ప్రాణ త్యాగానికి సిద్ధం

- బీఎస్పీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక హత్యకు కుట్ర
- ప్రజాస్వామ్యంలో అగ్రకులాలే పోటీ చేయాలా....
- బహుజనులు పోటీ చేయకూడదా...
- తనపై జరిగిన అత్యాయత్నాన్ని బహుజన అంతా ఖండించాలి
- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): బహుజనుల కొరకు ప్రాణ త్యాగానికి సిద్ధం అని సూర్యాపేట బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదివారం రాత్రి ఆత్మకూరు మండలం గట్టిగల్లు గ్రామానికి ప్రచారానికి వెళ్లిన తనపై అదే గ్రామానికి చెందిన సామ తిరుమలరెడ్డి, రాజశేఖర్ రెడ్డి పథకం ప్రకారం హత్య చేయుటకు కుట్రపన్నారని బిఎస్పి కార్యకర్తలు, గన్ మెన్ ప్రతిఘటించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నానని, తనకు రక్షణగా వచ్చిన డ్రైవర్ కు, కార్యకర్తలకు గాయాలయ్యాయని అన్నారు. ఇదంతా బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆడుతున్న నాటకం అని, బహుజన నాయకుడు పోటీ చేస్తే జీర్ణించుకోలేకనే ఇలాంటి దారుణానికి ఒడిగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై మంత్రి జగదీష్ రెడ్డి 70 కి పైగా కేసులు మోపిన కానీ చావు నోట్లో తలకాయ పెట్టి బహుజనుల కోసం పోటీ చేస్తున్నానని, బహుజనులు చంపుకుంటారో రక్షిస్తారో తేల్చుకోవాలని కోరారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మోసం చేశారని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం, రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యంలో ఎవరైనా పోటీ చేసే హక్కు ఉంటుందని, చర్యలకు కానీ ఇలాంటి దుచ్చెర్లకు పాల్పడడం శోచ నీయమని ఆవేదన వ్యక్తం చేశారు. 90 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రకులాల దూకుడుకు కళ్లెం వేయాలని, బహుజన రాజ్యాధికారం బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలోనే సాధ్యమని తెలిపారు. కావాలనే భూతగాదాలుగా అగ్రకుల నాయకులు చిత్రీకరిస్తున్నారని, తనపై దాడి అనంతరం, నిందితుల్ని పోలీసులు వెనకేసుకొస్తున్నారని, 100 నెంబర్ కు కాల్ చేసిన గంట వరకు పోలీసులు స్పందించలేదని అక్కడ ఉన్న ఒక పోలీస్ కానిస్టేబుల్ భయంతో పరారయ్యాడని పేర్కొన్నారు. అగ్రకులాల నాయకులకు ఒక రకమైన సెక్యూరిటీ బహుజనులకు ఒకరకమైన సెక్యూరిటీ ఈస్తు పోలీసులు మంత్రికి కొమ్ముగాస్తున్నారని తనపై దాడి జరిగిన అనంతరం దాడి చేసిన వ్యక్తులు అధికార పార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లారని సిసి ఫుటేజీలు పరిశీలిస్తే దొరుకుతాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాతర్ల పహాడ్ సర్పంచ్ మల్లయ్య యాదవ్, ఇస్తాలపురం ఎంపీటీసీ చెరుకు ఇందిరా, 13వ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుక యాదవ్, దాసరి శ్రీనివాస్, ఎండీ.రక్బర్, నకిర కంటి వెంకన్న, బీఎస్పీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకృత చర్యలకు పాల్పడితే రాజకీయ సమాధి కడతాం

- బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు భీమయ్య గౌడ్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): దొరలు, పెతందారులు ఆకృత చర్యలకు పాల్పడితే రాజకీయ సమాధి కడతామని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు భీమయ్యగౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఆదివారం ఆత్మకూరు ఏస్ మండలం, గటికల్లు గ్రామంలో బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పై జరిగిన దాడి హేయమైన చర్య అన్నారు. బహుజన రాజ్యం ఏర్పాటు కోసం ఒక బీసీ బిడ్డ పోరాడుతుంటే ప్రజలలో బీఎస్పీ పార్టీ ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల కోసం రాజ్యాధికారం కోసం పోరాడుతుంటే, ఇలాంటి అరాచకాలకు పాల్పడవుతున్నారని, మీకు త్వరలోనే ఓటు ద్వారా బుద్ధి చెప్తామని తెలిపారు. ఆత్మకూర్ ఎస్ మండల ఎస్సై గొడవ జరుగుతున్న సమయంలో ఇన్ఫర్మేషన్ ఇచ్చినా కానీ ఆలస్యంగా వచ్చి దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయకుండా వాళ్ళని భుజగించే పని చేశారని అన్నారు. బహుజనులపై దాడి చేస్తే ఇకపై సహించేది లేదని దానికి మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్, ఇస్తాలపురం ఎంపీటీసీ చెరుకు ఇందిర, ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ పోకల ఎలిజబెత్, నకిరేకంటి వెంకన్న, పట్టణ అధ్యక్షులు గట్టు గోపి, ఉపేందర్, కళ్యాణి, లలిత, నాగయ్య, శోభాభాయ్,నవీన్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఫుల్ జోష్ రోజురోజు చేరికలతో మరింత బలం

ఇబ్రహీంపట్నం, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహం పెరుగుతుంది. బిఆర్ఎస్ వివిధ పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు రోజు రోజుకు చేరుతుండ డంతో పార్టీలో మరింత జోష్ పెంచు తోంది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఆరవ వార్డు నుండి మైనార్టీ సోదరులు ఉద్యమ నాయకులు, వడ్డెర సంఘం నాయకులు కౌన్సిలర్ బర్ల మంగ జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ వారిని అభినందిస్తూ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం,మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శక్తివంచన మేరకు కృషి చేస్తామని తెలియజేశారు.



# నేడు సూర్యాపేట కు సీఎం కేసీఆర్ రాక

- మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానున్న సభ
- సీఎం కేసీఆర్ రాకకు సర్వం సిద్ధం
- భారీగా తరలి వచ్చేందుకు జనం సన్నద్ధం



సూర్యాపేట, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాసభ లో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్ చివరగా నేడు సూర్యాపేటలో ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటలకు నూతన వ్యవసాయ మార్కెట్ సమీపంలో తలపెట్టిన బహిరంగ సభల్లో ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించనున్నారు. సభలకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. సభలకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చేందుకు సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు సిద్ధమవుతున్నారు. నేటి జరుగనున్న సభతో ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం పూర్తి కానున్నది. ఇప్పటివరకు జరిగిన అన్ని చోట్లా ఉద్యమ నేత, అభివృద్ధి ప్రదాత కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# జిల్లా అంతటా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- మరింత కఠినతరం కానున్న నిఘా
- 24/7 పాటు నిరంతరం తనిఖీలు
- పకడ్బందీగా ఎం.సి.సి అమలు
- కలెక్టర్, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



సూర్యాపేట, నవంబర్ 20(తీన్మార్ న్యూస్): జిల్లాలోఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా అంతట కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం జిల్లాకు వచ్చిన స్పెషల్ వ్యయ పరిశకులు బాల కృష్ణన్, వ్యయ పరిశీలకులు ప్రమోద్ కుమార్, విజయ్ నెట్ కె , యస్.పి.రాహుల్ హెగ్డే, ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక లతో కలసి ఎన్నికలకు సంబంధించి వ్యయ ఖర్చులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నుండి 24 మంది, కోదాడ నుండి 34, సూర్యాపేట నుండి 20, తుంగతుర్తి నుండి 14 మంది జిల్లాలో మొత్తం 92 మంది అభ్యర్థులు పోటీలలో ఉన్నారని వివరించారు. ఆయా నియోజక వర్గాల వారీగా పోటీ అభ్యర్థుల రోజు వారీ వ్యయ ఖర్చులు షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్ లలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 1950 కింద అందిన 1478 ఫిర్యాదులను పరిష్కరించామని అలాగే సి.విజిల్ ద్వారా 312 రాగా 232 ఆర్.ఓ లెవల్ లో పూర్తి చేసాని అలాగే 80 ఫిర్యాదులు జిల్లా స్థాయిలో పరిష్కరించామని అన్నారు. సువిదా యాప్ ద్వారా 971 అనుమతులు గాను 792 ఇవ్వడం జరిగిందని అలాగే 173 అనుమతులు తిరస్కరించడం జరిగిందని మిగతా 2 పరిశీలన ఉన్నాయని, 4 పెండింగ్ లో కలవని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వివిటి, ఎంసీసీ , వివిస్టీ అలాగే పోలీస్ బృందాలతో 24/7 నిరంతరం నిఘా పెంచి పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న నగదు కింద 151 కేసులలో రూ. 31433630/– లు, 4 కేసులలో బంగారం, వెండి విలువ రూ. 12911426/–లు, 26 కేసుల లో ఇతర వస్తువుల విలువ రూ.11147956 /– లు , 652 లిక్కర్ కేసుల్లో దొరికిన అక్రమ మద్యం విలువ రూ. 37345391/– లు అలాగే పోలీస్ శాఖ ద్వారా దొరికిన 488 కేసుల్లో అక్రమ మద్యం విలువ రూ. 1890301/–లు , 9 కేసుల్లో దొరికిన మత్తు పదార్థాలు విలువ రూ. 5016250/–లు, మొత్తం 1300 కేసుల్లో 9,97, 44, 954 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నగదు, బంగారం, వెండి అలాగే ఇతర వస్తువులను బాధితుల ఆధారాలను పరిశీలన మేరకు గ్రీవెన్సు కమిటీ ద్వారా విడుదల చేయడం జరుగుతుందని వివరించారు. అక్రమ మద్యం కట్టడికి మరికొన్ని ఎక్సైజ్ బృందాలను అలాగే వస్త్ర, గృహోపకరణ దుకాణాల గోదాముల తనిఖీలు చేపట్టేందుకు జీఎస్ టి ఆదనవు బృందాలను పెంచనున్నట్లు వివరించారు. బ్యాంకు, డిజిటల్ లావాదేవీలపై గట్టి నిఘా ఉంచి రోజువారి లావాదేవీలను పరిశీలిస్తున్నామని తెలిపారు. తదుపరి యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లా లో 172 ప్రాంతాలలోని 348 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట భద్రత కల్పించనున్నట్లు అలాగే 7 చెక్ పోస్టులలో గట్టు నిఘా ఉంచి ప్రతి వాహనాన్ని తనిఖీలు చేస్తున్నామని అలాగే స్ట్రాంగ్ రూమ్స్ వద్ద భద్రతలో భాగంగా 182 కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ బలగాలకు విధులు కేటాయించనున్నట్లు తెలిపారు. సువిదా యాప్ ద్వారా వచ్చిన అనుమతులను పరిశీలన మేరకు అనుమతులు ఇస్తున్నామని వివరించారు.

1342 కేసులలో 2459 మంది వ్యక్తులను బైండవర్ చేశామని వివరించారు. అంతకు ముందు మీడియా సెంటర్, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, బ్యాంకింగ్ లావాదేవీల కేంద్రాలను కలెక్టర్ తో కలసి పరిశీలన చేశారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, ఎక్సైజ్ పర్యవేక్షకులు అనిత, డి.ఎస్.ఓ శ్రీధర్, ఎస్బిఐ ఏజిఎం జ్యోతి, ఎల్.డి.ఎం. బాపూజీ, ఆర్టిఓ వెంకట్ రెడ్డి, నియోజక వర్గాల వ్యయ పరిశీలకులు, ఎన్నికల విభాగం అధికారుకు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ ముప్పులో భారత్ నుంచి తొమ్మిది రాష్ట్రాలు

న్యూఢిల్లీ : వాతావరణ మార్పుల వలన పర్యావరణం దెబ్బతినే ప్రమాదంలో ఉన్న ప్రపంచలోని టాప్ 50 ప్రాంతాలలో భారత్ నుంచి పలు రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో బీహార్, యూపీ, మహారాష్ట్ర, పంజాబ్‌తో సహా తొమ్మిది రాష్ట్రాలు ఉన్నాయి. కొత్త ప్రచురించిన ఎక్స్‌డీఐ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. విశ్లేషణ ప్రకారం.. 2050లో అత్యంత ప్రమాదంలో ఉన్న టాప్ 50 రాష్ట్రాలు, ప్రావిన్సులలో యూఎస్, భారత్‌ల నుంచి అధికంగా ఉన్నాయి. ఉన్నాయి. భారత్ నుంచి బీహార్ (22వ స్థానం), యూపీ (25), అసోం (28), రాజస్థాన్ (32), తమిళనాడు (36), మహారాష్ట్ర (38), గుజరాత్ (48), పంజాబ్ (50) లు ఉన్నాయి. 1990తో పోలిస్తే 2050 నాటికి అసోం గరిష్టంగా 330 శాతం పెరుగుదలను చూస్తుంది. పాకిస్తాన్ కూడా సింధ్ ప్రావిన్స్‌తో సహా టాప్ 100లో అనేక ప్రావిన్సులను కలిగి ఉన్నది. గతేడాది జూన్–ఆగస్టు మధ్య సంభవించిన వినాశకరమైన వరదల పాకిస్థాన్‌లోని 30 శాతం ప్రాంతంపై ప్రభావాన్ని చూపిన విషయం తెలిసిందే. సింధ్ ప్రావిన్స్‌లోనే తొమ్మిది లక్షలకు పైగా ఇండ్లు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతిన్నాయి. యూఎస్‌లో ఆర్థికంగా ముఖ్యమైన కాలిఫోర్నియా, టెక్సాస్, ఫ్లోరిడా రాష్ట్రాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి. టాప్–50లో ఉన్న బహుళ ప్రావిన్సులు, రాష్ట్రాలతో ఉన్న ఇతర దేశాల్లో పాకిస్థాన్, ఇండోనేషియాలు ఉన్నాయి. ఐరోపా నుంచి లండన్, మిలన్, మ్యూనిచ్, వెనిస్ వంటి ప్రముఖ నగరాలు ఉన్నాయి.

# నిధులు ఉన్నట్లా.. లేనట్లా..?



ప్రత్తిపాడు:పంచాయతీలను ఏకగ్రీవం చేసుకుంటే ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆ పల్లెల్లో ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదు. పంచాయతీ ఉన్నతాధికారులు ప్రోత్సాహక నిధులు ఆ పంచాయతీ ఖాతాల్లో జమచేశామని చెబుతున్నారు. వాటి వినియోగంపై ఎటువంటి మార్గదర్శకాలు ఇంకా రాలేదని కార్యదర్శులు చెబుతున్నారు. పంచాయతీ ఖాతాల్లో నగదు లేక ఆర్థిక పరమైన ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయి. రహదారులు, పక్కా డ్రెయిన్లు తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్నా ప్రయోజనం శూన్యమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆ ఖాతాల్లోని నిధులు ఉన్నట్టా.. లేనట్టా.. అని అధికార పార్టీకి చెందిన పంచాయతీ సర్పంచులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 973 పంచాయతీలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు ఇస్తామని పంచాయతీలను ఏకగ్రీవం చేసుకుంటే వివిధ అభివృద్ధి పనులు చేసుకోవచ్చని అప్పట్లో ప్రభుత్వ పెద్దలు ఊదరగొట్టే ప్రసంగాలు చేశారు. దీంతో తమ ఊళ్లను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని పెద్దలు చర్చించుకుని ఉమ్మడి జిల్లాలో 242 పంచాయతీలను ఏకగ్రీవం చేసుకున్నారు. పొన్నూరు మండల పరిధిలోని గాయం వారి పాలెం పెద్దలు కూర్చుని పంచాయతీని ఏకగ్రీవం చేసుకున్నారు. ఆ ప్రోత్సాహక నిధులతో గ్రామ ప్రధాన వీధుల్లోని మురుగు కాలువలను అభివృద్ధి చేయాలని పెద్దలు తీర్మానించారు. ఆ నిధులు విడుదలఅయ్యాయి. వాటిపై ఎటువంటి మార్గదర్శకాలు అందలేదని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు. ఫలితంగా ఆ సమస్యలు అలానే ఉన్నాయని వారు వాపోతున్నారు. సుమారు ఏడాదిన్నర క్రితం ఆ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు మంజూరు చేస్తూ ఖాతాలో ఉన్నాయని గొప్పగా చెప్పుకున్నారు. వాటి వినియోగంపై ఎటువంటి మార్గదర్శకాలు రాలేదు. దీంతో ఆ నిధులు కాగితాలకే పరిమితమయ్యాయి. ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడంతో 2021, ఫిబ్రవరిలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెదనందిపాడు మండలం గోరిజవోలు గుంటపాలెం, అన్నపర్రు గ్రామాలు ఏకగ్రీవమయ్యాయి. ప్రోత్సాహకంగా వచ్చే నిధులతో సీసీ రోడ్లు నిర్మించాలని భావించారు. నిధులు వచ్చాయని అధికారులు చెబుతున్నా, వినియోగించేందుకు అవకాశం లేదని పేర్కొంటున్న పరిస్థితి. అన్నపర్రులో ఏకగ్రీవం కావడంతో వచ్చే నిధులతో గ్రామ పంచాయతీకి వెళ్లే రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి కేశవరెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఏకగ్రీవ పంచాయతీలకు నిధులు జమచేశాం. నిధుల వినియోగంపై గతం లోనే మార్గదర్శకాలు విడుదల చేశారు. పంచాయతీ తీర్మానం చేసుకుని శాశ్వతమైన పనులు నిర్వహించుకోవచ్చని ఆయన చెప్పారు.

# మిర్చి రైతుకు నిబంధనల మెలిక



బాపట్ల, : బీమా ఉంది.. కానీ నిబంధనలు వర్తిస్తాయి అంటున్నది ప్రభుత్వం. కాల్వల కింద సాగయ్యే మిర్చి బీమా పరిధి లోకి రాదని మెలిక పెట్టింది. వాతావరణ ఆధారితంగా సాగయ్యే మిర్చికి మాత్ర మే బీమా పరిహారం వర్తిస్తుందనే నిబంధనను వైసీపీ ప్రభుత్వం చేర్చింది. గత ప్రభుత్వం లో ఇది లేదు. గతేడాది, ప్రస్తుతం మాత్రం అన్‌ఇరిగేటెడ్ మిర్చి సాగుకు మాత్రమే పంటల బీమా వర్తిసుందనే నిబంధనను తీసుకువచ్చారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో వేల మంది రైతులకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో దాదాపు 12,000 హెక్టార్లకు పైనే మిర్చి సాగ యిందనేది అంచనా. ఇక పల్నాడు జిల్లా కు వచ్చేసరికి ఇది 55,000, గుంటూరు జిల్లాలో సుమారు 16,500 హెక్టార్లుగా ఉంది. ఈ మొత్తం సాగులో దాదాపు 75 శాతం వివిధ కాలువల కిందే ఉంది. ప్రభుత్వం చేర్చిన అన్‌ఇరిగేటెడ్ అనే నిబంధనతో మెజారిటీ రైతులకు బీమా ఫలాలు అందకుండా పోయే అవకాశం ఉంది. సాగయ్యే మిర్చిలో ఎక్కువ భాగం సాగర్, డెల్టా కాలు వల కిందనే ఉంది. అలాంటిది బీమా పరిహారం కిందకు ఎక్కువ మంది రైతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది తెగుళ్ల బారిన పడడం తో విధిలేని పరిస్థితుల్లో మిర ప పైరును రైతులు వేల ఎక రాల్లో దున్నేశారు. ప్రస్తుతం కూడా అలాంటి పరిస్థితి ఉమ్మడి ప్రకాశం పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొంది. తాజాగా మార్టూరు మండలంలో చేతి కొచ్చిన మిరప పంటను దున్నేశారు. నాణ్యతలేని విత్తనాల వల్ల తమకు ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు వాపోతున్నారు. కళ్ల ముందు మిర్చి రైతుల వెతలు ఇలా ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం బీమా పరిహారం విషయంలో నిబంధనల మెలికతో రైతుల ప్రయోజనాలకు గండికొడుతుంది. తెగుళ్లు, విపత్తులు సర్వసాధారణమైన వేళ కేవలం వాతావరణ ఆధారిత మిరపకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుందనే నిబంధనను చేర్చడం ఎంతవరకు భావ్యమని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే రైతుల ఆందోళనను అర్థం చేసుకున్న యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుని మొత్తం మిర్చి సాగును బీమా గొడుకు కిందకు తీసుకురావాలని అభ్యర్థిస్తున్నారు. మిర్చి ధర మాత్రం ఘనంగా ఉంది. కానీ దిగు బడులు పేలవంగా ఉంటున్నాయి. అంతుచిక్కని తెగుళ్లకుతోడు ప్రకృతి విపత్తులు మిర్చి రైతును రెండేళ్లుగా కుంగదీస్తున్నాయి. పెట్టుబడి ఎక్కువ వుతుండడం ప్రభుత్వం వైపు నుంచి సహాయం కొరవడడంతో ఈ ఏడాది మిర్చి సాగు గతంలో కన్నా తగ్గింది. అనూహ్యంగా రేటు పెరిగింది. ఏసీ మిర్చి క్వింటాకు రూ.22,000పైనే ఉంది. వేసిన కొద్ది మందికి కూడా దిగుబడులు ఆశాజనకంగా లేక పోవడం, తెగుళ్లు సోకడంతో ధర నిలకడపైనే రైతు లు ఆశలు పెట్టుకున్నారు.

# పట్టు తప్పిన ప్రోత్సాహకాలు




గొల్లప్రోలు:ఏడాది కాలంగా పట్టుగూళ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలూ లేవు. రెండేళ్లుగా పట్టు పురుగులు పెంచే షెడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో అందించే రాయితీ సొమ్మూ రైతులకు చెల్లించడం లేదు. కాకినాడ జిల్లాలో 850 మంది పట్టు రైతులకు రూ.80 లక్షలు ప్రోత్సాహక సొమ్ము అందించాల్సి ఉంది. బైవోల్టిన్ పట్టు గూళ్లు పండించే రైతులకు కేజీకి రూ.50 చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహక సొమ్మును అందిస్తుంది. గత ఏడాది మార్చి వరకే ఈ సొమ్మును అందించారు. ఏప్రిల్ నుంచి ఈ సొమ్ము అందడంలేదు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోనే 250 మంది రైతులకు ప్రోత్సాహకాల సొమ్ము అందించాల్సి ఉందని స్థానిక రైతులు తెలిపారు. పెట్టుబడులు పెరిగాయి. పట్టుగూళ్లను దూర ప్రాంతాల మార్కెట్‌కు తరలించాల్సి ఉంటుంది. అందుకు రవాణా వ్యయం అధికంగా ఉంటుంది. పట్టుగూళ్ల నుంచి దారం తీసే రీలర్లకు ప్రభుత్వ ప్రోత్సహక సొమ్మును అందించక వారూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. కేజీ సిల్క్‌కు రూ. 150 చొప్పున ప్రభుత్వం రీలర్లుకు ప్రోత్సాహక నగదును అందిస్తుంది. అధికారులకు విన్నవించినా స్పందనలేదని వారు వాపోయారు. జిల్లాలో 850 మంది పట్టు రైతులకు గత ఏడాది ఏప్రిల్ నుంచి రూ. 80 లక్షలు ప్రోత్సాహకాల సొమ్ము చెల్లించాల్సి ఉంది. సాధారణ, ఏఆర్ఎం కేంద్రాల రీలర్లుకు 2021 నుంచి రూ. 78 లక్షలు ప్రోత్సాహకాల సొమ్ము చెల్లించాల్సి ఉంది. రైతులకు సొమ్ము చెల్లింపు కోసం ప్రతిపాదనలు పంపాం. పట్టుపురుగులు పెంచేందుకు షెడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో రూ.3 లక్షలు చొప్పున చెల్లింపు రెండేళ్లుగా నిలిచిపోగా ఈఏడాది నుంచి తిరిగి ప్రారంభించారు. ఉపాధి పథకంలో రూ.3 లక్షలు, సెంట్రల్ సిల్క్ బోర్డు రూ. 3 లక్షలు చొప్పున షెడ్డు నిర్మాణానికి రైతులకు రాయితీగా లభిస్తుంది.

# మురుగు, తాగునీటి పైపులు ఒకేచోట




అమరావతి:అప్పట్లో ఆ నీళ్లు తాగి 18 మంది చనిపోయారు. ఆ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనమైంది. డ్రైనేజీ కలిసిన నీళ్లు తాగి అంతమంది చనిపోతే యంత్రాంగం పర్యవేక్షణ లేదా? పైపులు తరచూ పరిశీలించటం లేదా అని తీవ్రమైన విమర్శలు వచ్చాయి. దాని నుంచి ఏ మాత్రం నగరపాలక సంస్థ గుణపాఠాలు నేర్చుకోలేదనటానికి తాజాగా వికాస్‌నగర్‌లో నిర్మాణమే ఉదాహరణ. మొదటి లైన్ శివారు(వాటర్ ట్యాంకుల వద్ద)లో తాగు, డ్రైనేజీ నీళ్లు కలిసిపోయేలా అక్కడ కల్వర్టులు, మురుగుకాల్వల నిర్మాణాలు చేశారు. సుమారు 30 వేల మందికి పైగా ప్రజలకు సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్ విషయంలో ఏమాత్రం ఇంజినీరింగ్ అధికారులు జాగ్రత్తలు తీసుకోలేదు. తాగునీటిపైపు లైన్ తొలిగించి పనులు చేద్దామనే ఆలోచన కూడా చేయలేదు. లీకులు ఏర్పడితే తాగు, డ్రైనేజీ నీళ్లు కలిసి సరఫరా అయ్యే పరిస్థితి లేకపోలేదు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం మురుగునీటి కాల్వలు, భారీ కల్వర్టులు నిర్మిస్తున్నారు. ఇంకా పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూమిలోపల ఉన్న తాగునీటి పైపులైన్లు గుర్తెరగటం లేదు. వాటి పక్కనే డ్రైనేజీ కాల్వలు గుడ్డిగా కడుతున్నారు. కళ్లముందే తాగునీటి పైపులైన్లు కనిపిస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా వికాసనగర్, నవభారత్‌నగర్, జేకేసీ రోడ్, ఎస్‌వీఎన్ కాలనీలోని పలు చోట్ల డ్రైనేజీ కాల్వలకు సంబంధించిన కల్వర్టులు నిర్మించారు. వాటి కిందే తాగునీటి పైపులైన్లు ఉండటం గమనార్హం. కనీసం తాగునీటి పైపులైన్లకు భవిష్యత్తులో లీకులు ఏర్పడినా వాటిల్లోకి డ్రైనేజీ నీళ్లు చొచ్చుకురాకుండా ఉండటానికి కేసింగ్ పైపులు తొడిగి జాగ్రత్తలు తీసుకోవాలి. పనులు జరిగే ప్రదేశాల్లో ఏఈలు, డీఈలు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, సచివాలయాల్లో ఉండే ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మౌలిక సదుపాయాల కల్పన సెక్రటరీలు ఇలా ఎంతో మంది ఉన్నారు. ఇప్పటికీ పొన్నూరు రోడ్, పాతగుంటూరు తదితర ప్రాంతాల్లో కొన్నిచోట్ల తాగునీళు వాసన వస్తున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు ఉన్నాయి. చివరకు ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలోనూ మున్సిపల్ అధికారులు కార్పొరేటర్లకు ఇచ్చిన నీళ్ల బాటిల్స్ వాసన వస్తున్నాయని పాతగుంటూరుకు చెందిన మహిళా కార్పొరేటర్ ఒకరు ఆ నీళ్లు పారబోయించి తిరిగి కొత్త సీసాలు పెట్టాలని సూచించారు. నగరంలో భూగర్భ డ్రైనేజీ పనుల కోసం రహదారులు తవ్వేసి తిరిగి పునరుద్ధరించలేదు. దీంతో చాలా చోట్ల తాగు, మురుగునీటి పైపులు కలిసి ఉన్న చోట వాటికి లీకులు ఏర్పడి కలుషిత నీళ్లు వస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఉదంతాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా వెంటనే వికాస్‌నగర్ ప్రాంతంలో కల్వర్టు కింద ఉన్న పైపులైన్‌ను మార్చటమో, కేసింగ్ తొడగటమో చేయాలి.

# తరుముతున్న ఆపద



కాకినాడ :సుదీర్ఘ సాగర తీరం.. ప్రకృతి సిద్ధ మడ అడవులు.. గోదావరి కడలిలో కలిసే సంగమ ప్రాంతం.. జీవవైవిధ్యానికి ఆలవాలమై.. ప్రకృతి రమణీయత ఉట్టిపడే ప్రదేశాలివి.. సరీసృపాల్లో ప్రాచీనమైన సముద్ర తాబేళ్లకు ఈతీరమే అనువైనది. ఏళ్లుగా ఆహార అన్వేషణకు, సంతానోత్పత్తికి తీరానికి వస్తున్న తాబేళ్లకు రక్షణ కరవుతోంది. తాబేళ్ల మృత కళేబరాలు ఒడ్డుకు కొట్టుకొస్తుండడం కలవరపెడుతుంటే.. ఏటా డిసెంబరు ఆఖరు నుంచి సంతానోత్పత్తి కోసం తీరానికి వచ్చి గుడ్లు పెడుతున్న తాబేళ్ల సంరక్షణ సమర్థంగా సాగకపోవడం విమర్శలకు తావిస్తోంది. కోరుకొండ మండలం బూరుగుపూడి చెక్‌పోస్టు వద్ద అటవీ శాఖ తనిఖీల్లో తాబేళ్ల అక్రమ రవాణా గుర్తించారు. 16 బ్యాగుల్లో 450 తాబేళ్లు ఒడిశాకు తరలిస్తుండగా వ్యాను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేశారు. అంతర్వేది నుంచి కాకినాడ తీరం వరకు చనిపోయిన తాబేళ్లు ఒడ్డుకు కొట్టుకొస్తున్నాయి. తీరంలో చమురు కంపెనీలు, ఇతర పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధిచేయకుండా పైపుల ద్వారా సముద్రంలోకి నేరుగా వదిలేస్తున్నాయి. సీఆర్‌జడ్ పరిధిలో రొయ్యల అక్రమ సాగుతో కాలుష్యం, దుర్వాసన వేధిస్తున్నాయి. కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 161 కి.మీ. సాగర తీరం ఉంది. గతంతో పోలిస్తే కాలుష్య తీవ్రత పెరిగింది. కాకినాడ, కోనసీమ, తూ.గో. జిల్లాల్లో ఎక్కడా వ్యర్థాల శుద్ధికేంద్రాలు లేక గృహ, వాణిజ్య వ్యర్థాలు నేరుగా కాలువలు, గోదావరి, కడలిలో కలిసిపోతున్నాయి. పలు పరిశ్రమలు వ్యర్థాలను నేరుగా వదలడమూ అనర్థానికి కారణమే. ఇటీవల కాకినాడ, సఖినేటిపల్లి, మలికిపురం, మామిడికుదురు, అల్లవరం పరిధిలోని తీర ప్రాంతంలో తాబేళ్ల మృత కళేబరాలు దర్శనమిస్తున్నాయి.

# సరోవర పనుల్లో సాగదీత



చిత్తూరు: స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చెరువులను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు గతేడాది ఏప్రిల్‌లో అమృత్ సరోవర్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో పనులు ప్రారంభించినా ఆశించిన ఫలితాలు దక్కలేదు. ఎంపిక చేసిన ప్రాంతాల్లో కొత్తగా చెరువుల తవ్వకం చేపట్టి నీటి నిల్వలు పెంచడం దీని ఉద్దేశం. కాగా రాష్ట్ర ప్రభుత్వం పనుల పూర్తిపై పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో ఇటు కూలీలకు ఉపాధి దొరక్క అటు పనులు పూర్తికాక పథకం నీరుగారుతోంది. ఉమ్మడి జిల్లాలో 496 చెరువులు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో 171 చెరువుల పనులు ప్రారంభించగా 84 పూర్తిచేశారు. గతేడాది ఏప్రిల్‌లో పథకానికి శ్రీకారం చుట్టి ఆగస్టు 15న ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నారు. ఒక్కో చెరువులో ఎకరం పైగా వీలునుబట్టి తీసుకోవాల్సి ఉంది. దీనికి బండ్ ఏర్పాటు చేసి నీరు నిల్వ ఉండేలా చూడాలి.

దీనికి చుట్టూ మొక్కల పెంపకం చేపట్టాల్సి ఉంది. రెండు జిల్లాల్లో పనులపై పాలకులు పెద్దగా శ్రద్ధ పెట్టలేదు. ఉన్న నిధులు సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యారు. ప్రతి చెరువుకు రూ.10 లక్షల నుంచి ప్రాంతాన్ని బట్టి అంచనాలు పెంచుకోవడానికి వెసులుబాటు ఉంది. నరేగా నిధులకు ఇబ్బంది లేకుండా కేంద్రం చర్యలు తీసుకుంది. నగరి మండలంలో 11 చెరువులను ఎంపిక చేయగా రెండు పూర్తిచేశారు. కావేటిపురంలో రెండింటికి ఒకటే పూర్తిచేశారు. గుండ్రాజుకుప్పం, మడిపాల తదితర గ్రామాల్లో పనులు పూర్తిచేయలేదు. పెదపంజాణిలో 11 చెరువులకుగాను రెండుచోట్ల పనులు కాగా పెనుమూరులో ఏడు చెరువులకుగాను ఒక్కటే పూర్తిచేశారు. మరో మూడుచోట్ల పురోగతిలో ఉన్నాయి.

# రహదారి ముక్కలు.. చెక్కలు



చెన్నూరు : లక్షలాది రూపాయలతో నిర్మించిన రహదారి అనతికాలంలోనే అధ్వానంగా మారింది. ఎక్కడ పడితే అక్కడ రోడ్డంతా ముక్కలుగా చీలిపోయింది. దశాబ్దకాలంగా నిత్యం వందలాది ఇసుక లారీలు వెళ్తుండటంతో రహదారి కుంగిపోయి ముక్కలవుతోంది. ఈ ముక్కల రోడ్డు మధ్యలో గడ్డి, మొక్కలు మొలకెత్తుతున్నాయి. ఈ రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు నరకయాతన పడుతున్నారు. ఇదీ చెన్నూరు పట్టణంలోని గోదావరిరోడ్డు దుస్థితి.. ఇసుక అవసరాల నిమిత్తం సింగరేణి సంస్థ 30 ఏళ్ల వరకు అనుమతులు పొంది 2009లో చెన్నూరు గోదావరినదిలో ఇసుక తవ్వకాలు ప్రారంభించింది. ప్రతిరోజు వందలాది లారీల్లో ఇసుకను తరలించడంతో గతంలో నిర్మించిన సిమెంటు రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ద్విచక్ర వాహన చోదకులతో పాటు పాదచారులు కాలినడకన వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అప్పటి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజ ల డిమాండ్ మేరకు 2015లో సింగరేణి అధికారులు సుమారు రూ. కోటితో సిమెంటు రహదారి నిర్మించారు. అయితే ఇసుక లారీల రాకపోకలతో ఎనిమిదేళ్లకే రోడ్డు అధ్వానంగా మారింది.. చెన్నూరులోని 63వ జాతీయ రహదారి నుంచి గోదావరి ఒడ్డు వరకు సిమెంటు రోడ్డును నిర్మించారు. జులై, 2015లో పనులు పూర్తికాగా ఏడాదికే రోడ్డుపై అక్కడక్కడ పగుళ్లు తేలాయి. ఆ సమయంలో మరమ్మతులు చేపట్టకపోవడంతో ప్రస్తుతం రోడ్డంతా అధ్వానంగా మారింది. రెండు, మూడు ఇంచుల వెడల్పుతో రహదారిపై పగుళ్లు తేలడంతో వాహనాలు అదుపుతప్పుతున్నాయి. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇసుకలారీలు వెళ్లడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. నిత్యం వందలాది సంఖ్యలో ఇసుక లారీలు వెళ్తుండటంతో రహదారి పగుళ్లు తేలి ముక్కలుగా మారింది. పగుళ్లు తేలి అధ్వానంగా మారిన రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ద్విచక్ర వాహనచోదకులు నరకయాతన పడుతున్నారు. వాహనాలు అదుపుతప్పి చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి మీదుగానే నిత్యం రైతులు తమ పంటచేన్లకు వెళ్తుంటారు. చెన్నూరు గోదావరి నది ఉత్తరవాహిని తీరం కావడంతో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారు. శివరాత్రి, ఏకాదశి, తదితర పర్వదినాల్లో వేలాదిమంది తీవ్ర ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. గోదావరిరోడ్డు పూర్తిగా ధ్వంసంకావడంతో రాకపోకలు సాగించేం దుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెడల్పుగా పగుళ్లు తేలిన చోట్ల ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి పడిపోవడంతో గాయాలపాలవుతున్నాం. రాత్రివేళల్లో అయితే నరకయాతన పడుతున్నాం. అధికారులు స్పందించి కొత్తగా రహదారి నిర్మించాలి

# నాడు మురికికూపం.. నేడు సుందర రూపం





ఖమ్మం: మురికి కూపంగా మారి ఖమ్మంవాసులను దశాబ్దాలుగా పట్టి పీడించిన గోళ్లపాడు ఛానల్.. ఇప్పుడు నగర సిగలో మరో మణిహారంగా మారింది. కాల్వకు రెండువైపులా ఆక్రమణలు, చెత్తాచెదారంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచి దుర్గంధం వెదజల్లిన గోళ్లపాడు కాల్వ.. ఆధునికీకరణ పేరిట ముగ్ధ మనోహరంగా తయారైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కేటాయించిన ప్రత్యేక నిధులు రూ.100 కోట్లతో నగరానికే వన్నె తెచ్చేలా గోళ్లపాడు ఛానల్ నిలుస్తోంది. ఆహ్లాదం, అందమైన ఫౌంటెయిన్లు, పచ్చదనంతో 10.6 కి.మీ. పొడవైన గోళ్లపాడు ఛానల్ పరిఢవిల్లుతోంది. ఈకాల్వ పొడవునా భూగర్భంలో ప్రత్యేకంగా మురుగునీటి వ్యవస్థ, పైన సుందరీకరణ పనులు చేపట్టారు. చిన్నారుల ఆటవిడుపు కోసం క్రీడా ప్రాంగణాలు, పార్కులు ఏర్పాటు చేశారు. కాల్వపై మొత్తం పది పార్కులు నిర్మించారు. వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, వాల్ ప్రాజెక్టులు, ఆక్యుపంక్చర్ పార్కులు, పదుల సంఖ్యలో పట్టణ ప్రకృతి వనాలు వెలిశాయి. వివిధ రకాలైన 5 వేల మొక్కలు నాటారు. షటిల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టులను అందుబాటులోకి తెచ్చారు. అన్నిచోట్లా మొబైల్ టాయ్‌లెట్స్ ఉన్నాయి. రాత్రిపూట ఎల్ఈడీల వెలుగులతో గోళ్లపాడు ఛానల్ సరికొత్త అందాలు సంతరించుకుంటోంది. ఈ ఛానల్‌పై నిర్మించిన పార్కులకు వైతాళికుల పేర్లు పెట్టడం మరో విశేషం. ప్రొ.జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, కాళోజీ, పుచ్చలపల్లి సుందరయ్య, పద్మశ్రీ వనజీవి రామయ్య, మహ్మద్ రజబ్ అలీ, మంచికంటి రామకిషన్‌రావుల నామకరణం చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా గోళ్లపాడు ఛానల్‌పై ఏర్పాటుచేసిన చెస్ పార్కు, అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన స్కేటింగ్ రింక్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. రష్యాలో మాదిరిగా ప్రత్యేక పరిజ్ఞానంతో రూపొందించిన చెస్ పార్కు అబ్బురపరుస్తోంది. పంజాబ్ నుంచి చెస్ కాయిన్స్ తెప్పించారు. కలెక్టర్ వీపీ గౌతమ్ ఆలోచనల నుంచి పుట్టిన ఈ చెస్ పార్కు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడలేదు. రాష్ట్రంలోనే తొలి చెస్ పార్కుగా కితాబు అందుకుంటోంది. సుందరయ్య పార్కులో రూపొందించిన స్కేటింగ్ రింక్ ఆకట్టుకుంటోంది. 130 మీటర్ల పొడవుతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేశారు. ఇక్కడ పిల్లలకు స్కేటింగ్ పోటీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# సమయం స్వల్పం.. దరఖాస్తులు అధికం



పెద్దపల్లి:రెండు పడకగదుల ఇళ్ల కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 20న తుది గడువు కాగా మొత్తం 1,494ఇళ్లకు 13,683 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో 675 ఇళ్ల కోసం మొత్తం 7, 672 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 25 వరకు క్షేత్రస్థాయిలో ఆయా తహసీల్దార్ల పరిధిలో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ, ఆర్థిక జీవన పరిస్థితులు పరిశీలించనున్నారు. జిల్లావ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వారీగా 10 బృందాలు ఏర్పాటు చేశారు. జనవరి 23న మంత్రి ఈశ్వర్ చేతుల మీదుగా మంథని పట్టణంలోని పోచమ్మవాడలో రూ.5.78 కోట్లతో 92 ఇళ్లలో 74 ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇంకా 18 ఇళ్లు పంపిణీచేయాల్సి ఉంది. మిగిలిన చోట్ల ఎక్కడా ఇళ్లను పంపిణీ చేయలేదు. మండలాల వారీగా పూర్తి చేసిన ఇళ్లు వందల్లో ఉంటే దరఖాస్తులు వేలల్లో ఉన్నాయి. ఈ నెల 25వరకు పరిశీలన పూర్తి చేయాలని ఆయా అధికారులకు ఆదేశాలు రాగా తక్కువ కాలంలో అందరి ఇళ్లకు వెళ్లి సమగ్ర వివరాలు ఎలా సేకరిస్తారనేది ప్రశ్నగా మారింది. ఇళ్ల ఎంపికలోనూ కులాల వారీగా రిజర్వేషన్లు కేటాయించనుం డటంతో ఎవరికి ఎన్ని ఇళ్లు వస్తాయో అనేది అంతు చిక్కకుండా మారింది. దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుపేదలను పారదర్శకంగా ఎంపిక చేస్తాం. ఈ నెల 25 వరకు పరిశీలిస్తాం. అనంతరం మండలాల వారీగా గ్రామసభ నిర్వహించి అర్హులను గుర్తిస్తాం. తక్కువగా ఇళ్లు, ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులుండటంతో లక్కీ డ్రా తీసి కులాల వారీగా ఎంపిక చేస్తాం.

# స్వశక్తి సంఘాలకు సౌర వెలుగులు



జగిత్యాల:పెరుగుతున్న విద్యుత్తు బిల్లులతో నిరుపేదలకు భారంగా మారడం, సరఫరాలో అంతరాయంతో మరింత అవస్థలు పడాల్సి వస్తోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని స్వశక్తి మహిళా సభ్యులను గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సహిస్తోంది. సౌర విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్తు ఇబ్బందులు ఉండవంటూ అధికారులు మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇళ్లపై వారు తమకు అవసరమైన సామర్థ్యం మేరకు సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకొని విద్యుత్తు వినియోగిం చుకునే అవకాశముంది. ఇందుకు స్త్రీనిధి ద్వారా రుణాన్ని అందించడమే కాకుండా రాయితీ కూడా కల్పిస్తున్నారు. ఇప్పటికీ జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్తును వినియోగంలోకి తీసుకుని రాగా, మరిన్ని ఏర్పాటు చేసే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని మండలాల వారీగా 350 యూనిట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో) సహకారంతో గ్రామాల్లో మహిళా సభ్యులకు యూనిట్లను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 350 లక్ష్యానికి గానూ ఇప్పటికే 52 మంది యూనిట్లు ఏర్పాటు చేసేందుకు గుర్తించగా, జగిత్యాల మండలంలోని కల్లెడలో 8 యూనిట్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. మిగతా సభ్యులను ప్రోత్సహించేందుకు డీఆర్డీఏ ద్వారా మెప్మా, సెర్ప్ సిబ్బంది సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఆసక్తి కలిగిన మహిళా సభ్యులకు ప్రత్యేకంగా స్త్రీనిధి ద్వారా రుణాలు అందిస్తుండగా, రాయితీ కూడా కల్పిస్తున్నారు. ఆసక్తి కలిగిన మహిళా సభ్యురాలికి 2 లేదా 3 కి.వా. సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు ఫలకలను రాయితీపై మంజూరు చేసి ఇంటిపై ఏర్పాటు చేస్తున్నారు. రెండు కి.వా. సామర్థ్యం గల విద్యుత్తు యూనిట్ ద్వారా రోజు 8 యూనిట్ల విద్యుత్తు సరఫరా అవుతుంది. 3 కి.వా. సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 12 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రతి నెల వారు వినియోగించుకునే విద్యుత్తుకు అనుగుణంగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇంటి అవసరానికంటే ఎక్కువ ఉత్పత్తి అయితే దానికి విద్యుత్తు శాఖ నెట్ మీటర్ ద్వారా గ్రిడ్‌కు అనుసంధానిస్తారు. దీని ద్వారా మిగిలిన విద్యుత్తు ట్రాన్స్‌కో అధికారులు కొనుగోలు చేయనున్నారు. సౌర విద్యుత్తును మహిళా సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి. స్త్రీనిధి ద్వారా రుణాన్ని అందించడమే కాకుండా రాయితీ కూడా వర్తిస్తుంది. అంతేకాకుండా మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానించవచ్చు. విద్యుత్తు విక్రయించగా వచ్చే ఆదాయంతో సభ్యులు అయిదేళ్లలో స్త్రీనిధి రుణాన్ని చెల్లించొచ్చు. ఒకసారి యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 25 ఏళ్ల వరకు సౌర ఫలకలు పనిచేస్తాయి. అయిదేళ్ల వరకు గ్యారంటీ కూడా వర్తిస్తుంది.

# నేత కార్మికులకు దండిగా ఉపాధి



కరీంనగర్: రాష్ట్ర ప్రభుత్వం బతకమ్మ పండగ కానుకగా మహిళలకు అందజేసే చీరల డిజైన్లు, ఉత్పత్తి లక్ష్యం ఖరారైంది. దీంతో నేత కార్మికులకు చేతినిండా ఉపాధి లభించనున్నది. ఈసారి ఆకర్షణీయమైన డిజైన్ల కోసం డాబీ, జకార్డ్ పరికరాలతో జరీ, రంగుల నూలుతో ఉత్పత్తి చేయనున్నారు. జిల్లా వస్త్రోత్పత్తి పరిశ్రమలోని 15 వేల మరమగ్గాలను చేనేత, జౌళిశాఖ ముందే గుర్తించింది. ఏటా టెస్కో (రాష్ట్ర చేనేత సహకార సంస్థ) ఇచ్చే ఆర్డర్లు ఈ సారి తెలంగాణ పవర్‌లూం, టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీపీటీడీసీఎల్) నుంచి అందిస్తున్నారు. సేకరణ ధర మీటరుకు రూ.35.50లుగా నిర్ణయించారు. జిల్లా పరిశ్రమకు ఏడు నెలల ముందుగా చీరల ఆర్డర్లు వచ్చాయి. చీరలతో పాటు ఇతర ప్రైవేటు ఆర్డర్లు కూడా ఉంటాయి. దీంతో కార్మికుల కొరత ఏర్పడుతోంది. జిల్లాలోని నాలుగు వేల మంది కార్మికులున్నారు. వీరికి అదనంగా రెండు వేల మంది అవసరం. దీన్ని అధిగమించేందుకు ఇక్కడి వస్త్రోత్పత్తి దారులు ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాలతోపాటు మన రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి కార్మికులను జిల్లాకు రప్పిస్తారు. డాబీ, జకార్డ్ పరికరాలు అమర్చిన మరమగ్గాలపై డిజైన్లను బట్టి రోజుకు సగటున 6 లక్షల మీటర్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఒక్కో మరమగ్గంపై ఒక షిఫ్టునకు సగటున 25 మీటర్లు ఉత్పత్తి అవుతుంది. ఒక్కో కార్మికుడు సగటున నాలుగు మగ్గాలపై పని చేస్తాడు. రోజుకు రూ.900 వరకు కూలి గిట్టుబాటు అవుతుంది. చీరల కోసం ప్రభుత్వం ఏటా రూ.350 కోట్లు కేటాయిస్తుంది.రూ.225 కోట్లు చీరల ఉత్పత్తికి, మిగతా రూ.125 కోట్లు ప్రాసెసింగ్,ఉద్యోగుల జీతభ త్యాలు ఉంటాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాల ఆర్డర్లు సేకరణ పూర్తయ్యాక చెల్లింపుల ప్రక్రియ ఉంటుంది. బతుకమ్మ చీరల ఉత్పత్తిలోని కార్మికులకు 2019 వరకు పది శాతం నూలు రాయితీ చెల్లింపులు జరిగాయి. ప్రస్తుతం 2020లో పనిచేసిన కార్మికుల వివరాలను సేకరిస్తున్నారు.

# గడువు వారం.. లక్ష్యం సుదూరం



పెద్దపల్లి:రెండు రోజుల్లో పౌర సరఫరాల శాఖ బియ్యం తీసుకుంటుంది. గడువు కూడా మరికొన్ని రోజులు పొడిగిస్తామని మంత్రిగారే స్వయంగా నాకు చెప్పారు. -సీఎంఆర్ కోటాపై ఈ నెల 20న పెద్దపల్లిలో అదనపు పాలనాధికారి నిర్వహించిన సమీక్షలో మిల్లర్ల సంఘం నాయకుడి వ్యాఖ్యలు. ఈ మాటలతో అవాక్కవడం అధికారుల వంతైంది. 2021-22 వానాకాలం లెవీ కోటా పూర్తి చేయించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించగా తాజాగా లక్ష్యం పూర్తి చేయించేందుకు ఈ నెల 28 వరకు తుది గడువుగా పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అధికారులు మిల్లర్లతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 70 శాతం లెవీ కోటా పూర్తయింది. మరో నెల రోజుల్లో 2022-23 యాసంగి ధాన్యం కూడా విపణులకు రాబోతోంది. అయితే అంతకుముందు సంవత్సరానికి సంబంధించిన వానాకాలం కోటా పూర్తి కాలేదు. గతంలోనూ సకాలంలో కోటా పూర్తి చేయలేని పరిస్థితుల్లో 2022-23 వానాకాలం సీజన్‌లో ఇతర జిల్లాల ధాన్యాన్ని జిల్లాలోని మిల్లర్లకు కేటాయించలేదు. 2019 వానాకాలంలో సీఎంఆర్ కోటా పూర్తి చేయని మిల్లులపై రాష్ట్రవ్యాప్తంగా నిషేధం విధించారు. అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా బకాయి పడిన బియ్యం కోటాలో పెద్దపల్లి జిల్లా మిల్లర్లదే 29 శాతం వాటా ఉంది. దీంతో 33 మిల్లులపై నిషేధం విధించారు. అనంతరం మాయమైన ధాన్యానికి సంబంధించి డబ్బులు చెల్లించడంతో మెజారిటీ మిల్లులు నిషేధం నుంచి బయటపడ్డాయి. తాజాగా జిల్లాలోని 199 మిల్లుల్లో 100 వరకు బియ్యం బకాయి పడ్డాయి. ఇందులో 10 ఏసీకేల(ఒక ఏసీకేకు 29 టన్నులు) కంటే ఎక్కువ బకాయి పడినవి 65, 20 ఏసీకేల కంటే ఎక్కువ బకాయి పడినవి 15 వరకున్నాయి. 4 టన్నుల సామర్థ్యం కలిగిన మిల్లులను రెండు రోజుల పాటు నిరంతరాయంగా నడిపితే 3 ఏసీకేల బియ్యం తయారవుతుంది. కరెంటు కోతలు, కర్నెల్స్ కొరత, ఇతర సాంకేతిక సమస్యలు ఏర్పడితే మరింత ఆలస్యమవుతుంది. నిర్దేశిత గడువైన ఈ నెలాఖరులోగా లక్ష్యం పూర్తి చేయడం కష్టంగానే కనిపిస్తోంది. మరోవైపు కోటా పూర్తి చేయడంపై మిల్లర్లలో ద్వంద్వ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# వైద్య సేవల్లో నాణ్యతకు పెద్దపీట




గోదావరిఖని: వైద్య సేవల్లో నాణ్యతాప్రమాణాలను పెంపొందించాలనే లక్ష్యంతో 'ఎన్‌క్వాస్'(నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్) పోటీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని గర్రెపల్లి, రాఘవాపూర్, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎన్‌క్వాస్ బృందం ఇటీవల పరిశీలించింది. తాజాగా లక్ష్మీపురంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మార్చి 10, 11న పరిశీలించనుంది. గర్రెపల్లి, కమాన్‌పూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు ఇప్పటికే 'ఎన్‌క్వాస్'కు ఎంపిక కాగా గత మూడేళ్లుగా ఆర్థిక ప్రోత్సాహకాలు అందుతున్నాయి. మూడేళ్ల గడువు ముగిసిన నేపథ్యంలో గర్రెపల్లి ఆరోగ్య కేంద్రాన్ని డిసెంబర్ 23, 24వ తేదీల్లో కమాన్‌పూర్ ఆరోగ్య కేంద్రాన్ని ఈ నెల 16, 17 తేదీల్లో బృందం మరో సారి పరిశీలించింది. కోవిడ్ ఉద్ధృతి కారణంగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గతంలో దృశ్య మాధ్యమ విధానం(వర్చువల్)లో బృందం పరిశీలించింది. ఈ విధానంలో ధ్రువీకరణ పొందిన కేంద్రానికి ఎన్‌క్వాష్ గడువు సంవత్సరం మాత్రమే ఉండనుండటంతో తాజాగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గత నెల 19, 20న పరిశీలించారు. గతంలో లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షరతులతో కూడిన ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందినందున ఏడాది మాత్రమే ప్రోత్సాహకం అందించారు. వైద్యరంగంలో నాణ్యతా ప్రమాణాలు పెంపొందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో చేపట్టిన 'ఎన్‌క్వాస్ ' కార్యక్రమంలో ఆరు విభాగాల్లో పరిశీలిస్తారు. ఆయా ఆరోగ్య కేంద్రాల్లో ఓపీడీ(ఔట్ పేషెంట్స్), ఐపీడీ(ఇన్‌పేషెంట్స్), లాబొరేటరీ, ప్రసూతి గది, జాతీయ ఆరోగ్య పథకాల అమలు, సాధారణ నిర్వహణ తదితర అంశాల్లో ఒక్కో దానిలో మార్కులు కేటాయిస్తారు. గతంలో దృశ్య మాధ్యమ విధానం(వర్చువల్)లో బృందం పరిశీలించింది. ఈ విధానంలో ధ్రువీకరణ పొందిన కేంద్రానికి ఎన్‌క్వాష్ గడువు సంవత్సరం మాత్రమే ఉండనుండటంతో తాజాగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గత నెల 19, 20న పరిశీలించారు. గతంలో లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షరతులతో కూడిన ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందినందున ఏడాది మాత్రమేఈ ఆరు విభాగాల్లో 60 శాతానికి పైగా మార్కులు రావడంతో పాటు మొత్తం మీద 70 శాతం మార్కులు వస్తేనే సంబంధిత ఆరోగ్య కేంద్రాన్ని ధ్రువీకరణకు ఎంపిక చేసి ఆర్థిక ప్రయోజనాలను అందిస్తారు. దేశవ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు నిర్వహణ తీరును మెరుగు పరచాలనే లక్ష్యంతో కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రూపొందించిన ఈ కార్యక్రమాన్ని 2015 మే 15న ప్రారంభించారు.గతంలో దృశ్య మాధ్యమ విధానం(వర్చువల్)లో బృందం పరిశీలించింది. ఈ విధానంలో ధ్రువీకరణ పొందిన కేంద్రానికి ఎన్‌క్వాష్ గడువు సంవత్సరం మాత్రమే ఉండనుండటంతో తాజాగా రాఘవపూర్ ఆరోగ్య కేంద్రాన్ని గత నెల 19, 20న పరిశీలించారు. గతంలో లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షరతులతో కూడిన ఎన్‌క్వాస్ ధ్రువీకరణ పొందినందున ఏడాది మాత్రమే ఇక అప్పటి నుంచి దేశవ్యాప్తంగా ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యతాప్రమాణాలను పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ధ్రువీకరణ పొందిన ఆరోగ్య కేంద్రానికి ఏడాదికి రూ.3 లక్షల చొప్పున వరుసగా మూడేళ్లు, షరతులతో ధ్రువీకరణ పొందిన ఆరోగ్య కేంద్రానికి రూ.2 లక్షలు ఒకే సంవత్సరం ఆర్థిక ప్రయోజనాన్ని చెల్లిస్తారు. ఇందులో 25 శాతం ఆయా ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి ఇన్సెంటివ్‌గా చెల్లిస్తూ 75 శాతం నిధులను ఆయా కేంద్రాల్లో వైద్య సేవలు, నిర్వహణను మెరుగు పరిచేందుకు వినియోగించాల్సి ఉంటుంది.

# పశ్చిమాన నీటి కష్టాలు, కదలని ప్రాజెక్టులు



ఒంగోలు: జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశం ఎట్టకేలకు జరగనుంది. గత సమావేశం జరిగి దాదాపు పదకొండు న్నర నెలలు గడ`వగా ఇప్పటికి కీలక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికా రులకు ఆ సమావేశం గుర్తుకొచ్చింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి పర్యవేక్షణలో ప్రతిరెండు మాసాలకు ఒకసారి డీఆర్సీ జరగాలి. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో నలుగురు ఇన్‌చార్జి మంత్రులను నియమించగా అందులో తొలి ఇద్దరు ఒక్క సమావేశం కూడా నిర్వహించకుండానే మారారు. మూడో మంత్రి పి.విశ్వరూప్ రెండున్నరేళ్లలో ఐదుసార్లు నిర్వహించారు. ఇక ప్రస్తుత ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున ఏడాది క్రితం నియమి తులు కాగా గతేడాది మే 6న ఇక్కడ డీఆర్సీ సమావేశం నిర్వహిం చారు. ఇప్పటికి కనీసం ఐదుసార్లు జరపాల్సి ఉండగా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రి, అధికార పార్టీ కీలక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ఈ సమావేశం నిర్వహణలో ఉదాసీనత, జిల్లాలో పాలనా వ్యవహారాలు, పథకాల అమలు, అస్తవ్యస్తంపై ఈనెల 9న 'డీఆర్సీ నిర్వీర్యం' శీర్షికన ఆం?ధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో బాధ్యులందరిలోనూ కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో డీఆర్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రకాశం భవన్‌లో ఉదయం పదిగంటలకు ఇన్‌చార్జి మంత్రి నాగార్జున అధ్యక్షతన జరిగే సమావేశానికి కీలక అంశాలపై అధికారులు అజెండా సిద్ధం చేశారు. తాగునీరు, వెలిగొండ ప్రాజెక్టు, హౌసింగ్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అంశాలు అందులో ఉన్నాయి. జిల్లా శాశ్వత అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఈ నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అధికారం లోకి వచ్చిన ఏడాదిలో నీరిస్తామన్న వెలిగొండ ప్రాజెక్టు ఎండమావిని తలపిస్తోంది. ఈ ఏడాది అక్టోబరుకు మరో ముహూర్తాన్ని ఇటీవల సీఎం జగన్ ప్రకటించారు. ప్రాజెక్టు పూర్తికి ఇంకా రూ.3,600 కోట్లు అవసరం కాగా ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.101 కోట్లు కేటాయించారు.

# ఇష్టారాజ్యంగా అనుమతి లేని వెంచర్లు

సిరిసిల్ల: అనధికార లేఅవుట్లు అధికారులు, నాయకులకు బంగారు బాతుల్లా మారాయి. నాయకులకైతే వెంచర్‌లో వాటా, అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సిందే. ఇలా చేస్తే నిబంధనలు పట్టవు. చక్కగా విక్రయాలు చేసుకోవచ్చు. పలుకుబడి ఉంటే పురపాలికలకు, పంచాయతీలకు కేటాయించిన పదిశాతం లేఅవుట్ స్థలాలు సైతం రిజిస్ట్రేషన్ జరిగిపోతాయి. ఒకప్పుడు జిల్లా కేంద్రం, పురపాలికలకే పరిమితమైన రియల్ వ్యాపారం ఇప్పుడు మండలాలు, గ్రామాలకు పాకింది. అనుమతి లేని దందాలో రియల్టర్ల మాయలో పడ్డ కొనుగోలుదారులపై పన్నుల భారం పడుతోంది. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల పురపాలికలతోపాటు వేములవాడ గ్రామీణం, తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, కోనరావుపేట, చందుర్తి మండలాల్లో వెంచర్లు విస్తరిస్తున్నాయి. ఎకరాకు రూ.50 లక్షల నుంచి రూ.కోటిలోపు కొనుగోలు చేసి ప్లాట్లగా మార్చి దానిపై ఐదారు రెట్లు ఆర్జిస్తున్నారు. అనుమతుల్లేని ప్లాట్లు కొనుగోలు చేస్తున్నవారు తర్వాత మోసపోతున్నారు. ఇంటి నిర్మాణ సమయంలో అనుమతుల్లేక పన్నుల రూపంలో రూ.లక్షల్లో జరిమానా కట్టాల్సి వస్తుంది. వేములవాడ పురపాలికలో 22 అక్రమ లేఅవుట్లను గుర్తించి హద్దురాళ్లను తొలగించారు. వీటిలో రిజిస్ట్రేషన్లు చేయవద్దని టౌన్ ప్లానింగ్ అధికారులు సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ కూడా రాశారు. దీనిపై పట్టణంలోని రియల్ వ్యాపారులు, ప్రజాప్రతినిధులు ఏకమై రిజిస్ట్రేషన్లు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌పై ఒత్తిడి తీసుకొచ్చారు. దీంతో ఆయన కొన్ని రోజులు సెలవుపై వెళ్లారు. వారం పది రోజులు స్తబ్దతగా ఉన్నా.. తర్వాత నుంచి యథావిధిగా కొనసాగుతున్నాయి. సిరిసిల్ల పురపాలికలోని విలీన గ్రామాలు, తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె, లక్ష్మీపూర్, ఇందిరానగర్, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు గొల్లపల్లి, పదిర గ్రామాలు, కోనరావుపేట మండలం కేంద్రంతోపాటు కొలనూరు, సుద్దాల, నిమ్మపల్లిలో ఇటీవల పొలాలను దున్నేసి చదును చేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. మండలాల్లో అక్రమ లేఅవుట్లను నియంత్రించాల్సిన



ఎంపీవోలు, కార్యదర్శులు వీటిని పట్టించుకోవడం లేదు. ఆయా వెంచర్లలో అధికార పార్టీ నాయకులే భాగస్వాములుగా ఉండటమే ఇందుకు కారణం. వెంచర్లకు అనుమతులు తీసుకోవాలని నోటీసులు జారీ చేస్తే నాయకుల నుంచి ఫోన్లు చేయిస్తూ ఒత్తిడి చేస్తున్నారంటూ అధికారులు తప్పించుకుంటున్నారు. జిల్లాలో అనధికార లేఅవుట్ల నుంచి కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వ భూములు, వాగులు, వంకలు ఆక్రమించి ప్లాట్లగా మార్చారు. నాయకుల అండ ఉంటుందన్న ఉద్దేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నేతలు అడిగినంత సొమ్మును సర్దుబాటు చేస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు పురపాలికల్లోని లేఅవుట్ ఖాళీ స్థలాలను సైతం విక్రయించేస్తున్నారు. వేములవాడ పురపాలిక పరిధిలోని నాంపల్లి వద్ద పురపాలిక ఖాళీ స్థలం విక్రయించడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై పురపాలక సంఘం న్యాయస్థానాన్ని ఆశ్రయించి దానిపై స్టే తీసుకొచ్చింది. వేములవాడ పంచాయతీగా ఉన్నపుడు 35 లేఅవుట్ స్థలాల్లో 9.12 ఎకరాలు ఉంది. పురపాలికకు మారిన తరవాత కొన్ని చోట్ల ఆక్రమణలకు గురయ్యాయి. మిగతా స్థలాల్లో పాఠశాలలు, సామాజిక భవనాలు, పురపాలిక అవసరాలకు కేటాయించారు. ప్రస్తుతం ఈ స్థలాలకు పురపాలక సంఘం హద్దురాళ్లు ఏర్పాటు చేసింది.

పెరిగిన శునకాల బెడద

# నియంత్రణ చర్యలు శూన్యం

వీర్నపల్లి: ఒకప్పుడు కొత్తవారు కనిపిస్తే అరిచే ఊర కుక్కలు నేడు స్థానికులనే హడలెత్తిస్తున్నాయి. రాత్రుల్లో దొంగలను పసిగడతాయనుకుంటే స్థానికంగా ఉండే జనాలు, చిన్నారులు, వాహనదారులపై దాడులు చేస్తున్నాయి. ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న కుక్కల నియంత్రణకు చేపట్టిన చర్యలు జిల్లాలో ఎక్కడా కనిపించడం లేదు. పట్టణాల మాట అటుంచితే చిన్న చిన్న పల్లెల్లో సైతం వాటి సంఖ్య పెరిగి జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల హైదరాబాదులో ఓ చిన్నారిపై శునకాల గుంపు దాడి చేయడంతో మృతి చెందిన విషయం విదితమే. జిల్లాలోనూ చిన్నారులపై దాడి చేసిన సంఘటనలున్నాయి. పిల్లలను ఒంటరిగా పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎటునుంచి వచ్చి దాడి చేస్తాయోనన్న భయాందోళనకు గురవుతున్నారు. రహదారిలో వెళ్లే వాహనదారులను సైతం వెంబడిస్తున్నాయి. వాటి భయానికి వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయి. జిల్లాలో 2019తో పోలిస్తే 2022లో కుక్క కాటుకు గురైన బాధితుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తుంది. ముస్తాబాద్ మండల కేంద్రం శివారులో ఇంట్లో రొట్టెముక్క తింటున్న బాలుడిపై వీధి శునకం దాడి చేసి గాయపర్చింది. ఏడాదిన్నర క్రితం బంజేరుకు చెందిన దినసరి కూలీ కుక్క కాటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. పక్షం రోజుల క్రితం రంగంపేటకు చెందిన ఓ రైతు పంట పొలం వద్దకు వెళుతుండగా వీధి శునకం పిక్కలు తీసింది. ఏడాది క్రితం వీర్నపల్లి మండల కేంద్రంలో పిచ్చికుక్క నలుగురిని గాయపర్చింది. రంగంపేటలో మూడు నెలల క్రితం రాత్రి పూట పిచ్చి కుక్క 50 పాడి గేదెలపై దాడి చేసింది. ఇలాంటి ఘటనలు జిల్లాలో చాలానే ఉన్నాయి. ఇటీవల ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్‌లో గొర్రెల మందపై పడి



10కి పైగా జీవాలను పొట్టనబెట్టుకున్నాయి. చిన్నారులను తల్లిదండ్రులు స్వయంగా పాఠశాలలో దింపి రావాలి. సాయంత్రం బడి ముగింపు సమయానికి కచ్చితంగా తీసుకువచ్చేలా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి. ఆడుకునేందుకు వెళ్లే పిల్లలపై కుటుంబ సభ్యుల పర్యవేక్షణ ఉండాలి. శునకాల కాటుకు గురైతే వచ్చే సమస్యలపై పిల్లలకు చెబుతుండాలి. శునకాల గుంపు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకపోవడం మంచిది. కుక్క కాటుకు గురైతే నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలి. మూఢనమ్మకాలను పాటిస్తే ప్రాణాలకు ముప్పువాటిల్లే అవకాశాలు లేకపోలేదు. వెంబడించే శునకాల నుంచి కర్రలు, రాళ్లను వినియోగిస్తూ తప్పించుకునే ప్రయత్నం చేయాలి. కుక్కలు ఉండే ప్రదేశాల్లో వాహనాలను పెద్ద శబ్దంతో వేగంగా నడపకూడదు. ఇంటి పరిసరాలు అపరిశుభ్రంగా ఉంచుతూ, ఆహార పదార్థాలు, మాంసం రోడ్ల వెంబడి పడేస్తే అలవాటై అక్కడే మకాం వేస్తుంటాయి.

# అద్దె గదుల అవస్థలు ఇంకెన్నాళ్లు?



పెద్దపల్లి: పెద్దపల్లిలో నూతన సమీకృత పాలనప్రాంగణం ప్రారంభోత్సవం చేసుకొని ఆరు నెలలు గడిచాయి. కానీ జిల్లా కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు అద్దెభవనాల్లోనే కాలం వెల్లదీస్తున్నాయి. కొన్నింటిని కొత్త కలెక్టరేట్ భవనంలోకి తరలించగా మరికొన్ని మాత్రం అద్దెభవనాల్లోనే నిర్వహిస్తున్నారు. ఏళ్లుగా అద్దె చెల్లించకపోవడంతో తరచు వివాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఆబ్కారీ శాఖ కా ర్యాలయం అద్దె 30 నెలలుగా చెల్లించకపోవడంతో ఇంటి యాజమాని తాళం వేయడంతో సమస్య వెలుగులోకి వచ్చింది. బిల్లులు చెల్లించకపోవడంతో పలు కార్యాలయాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేసిన సందర్భాలున్నాయి. జిల్లా ఆడిట్ కార్యాలయం విద్యుత్తు బిల్లు చెల్లించకపోవడంతో ఇంటి యజమానికి సంబంధించిన మీటర్‌కు కూడ విద్యుత్తు నిలిపివేసిన ఘటనలు చోటుచేసుకు న్నాయి. జిల్లా ఏర్పడడానికి ముందే పెద్దపల్లిలో రవాణా శాఖ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. దీనికోసం ఎస్సారెస్పీ క్యాంపులోని ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. ఇక్కడే డ్రైవింగ్ ట్రాక్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ క్రమంలో కొత్తజిల్లాగా పెద్దపల్లి ఆవిర్భవించడంతో ఎస్సారెస్పీ క్యాంపులోని 20 ఎకరాల స్థలాన్ని జిల్లా సమీకృత భవనానికి కేటాయించారు. ఆర్టీవో కార్యాలయానికి ప్రత్యామ్నాయం చూయించడంలో జాప్యం జరుగుతుండడంతో అద్దెగదిలోనే చాలీచాలని వసతుల మధ్య కార్యాలయం నిర్వాహణ సాగుతోంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఐదేళ్ల క్రితం స్థలాన్ని కొనుగోలు చేశారు. కార్యాలయం నిర్మాణం కోసం రూ.60 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. స్థలం దారి విషయంలో వివాదం ఏర్పడడంతో కొనుగోలు ప్రక్రియ రద్దయింది. పెద్దపల్లిలో విద్యుత్తు శాఖ సొంత భవనాల్లో కార్యాలయాలను నిర్వహించేందుకు కార్యాచరణ చేపట్టడంలో ముందుంది. అద్దెగదుల్లో నిర్వహించే డీఈ ఆపరేషన్, డీఈ కన్‌స్ట్రక్షన్, ఎమ్మార్టీ కార్యాలయాలను రాఘవపూర్ సబ్‌స్టేషన్‌లోని భవన సముదాయంలోకి తరలించారు. ఈఆర్వో కార్యాలయం కూడ సబ్‌డివిజన్ కార్యాలయం పై అంతస్తులోకి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం సర్కిల్ కార్యాలయం ఒక్కటే అద్దె భవనంలో కొనసాగుతుంది. దీన్ని కూడ రాఘవపూర్‌లో తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ భవనాల్లో నిర్వహించిన పలు కార్యాలయాలు సమీకృత కలెక్టరేట్ భవనంలోకి వెళ్లడంతో ఖాళీగా ఉన్న పాత భవనాల్లోకి మరికొన్ని శాఖల కార్యాలయాలను తరలిస్తున్నారు. అద్దెగదిలో నిర్వహించిన తూనికలు, కొలతల కార్యాలయం, ఆబ్కారీ సూపరింటెండెంట్ కార్యాలయాలను బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ భవనాల్లోకి మార్చారు.

# నెత్తురోడుతున్న రహదారులు



కరీంనగర్ :ఒక్క క్షణం ఏమరుపాటుతో నిండు ప్రాణాలు బలవుతున్నాయి. అతివేగం.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలతో ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతున్న వారితో పాదచారులు, ద్విచక్రవాహన చోదకులకూ ముప్పు వాటిల్లుతోంది. తరచూ చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కల్గిస్తున్నాయి. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మూడేళ్లలో 1648 ఘటనలు జరగగా, 595 మృతి చెందారు. కట్టారాంపూర్‌కు చెందిన ధరావత్ సంపత్(34) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కరీంనగర్ నుంచి నగునూర్ గోదాంకు వెళ్తుండగా ఎలబోతారం క్రాస్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. కరీంనగర్‌కు చెందిన సాయిబాబా(19) తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీ–సుభాష్‌నగర్ ప్రాంతంలో ఆటోను తప్పించబోయి కింద పడిపోయాడు. ఎదురుగా వచ్చిన లారీ అతన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. కొండపల్కలకు చెందిన శ్రీకాంత్(28) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై కరీంనగర్‌కు వెళ్తుండగా మానకొండూర్ ఖాదర్‌గూడెం సమీపంలో వెనక వచ్చిన బొలెరో ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించాడు. మానకొండూర్ మండలం రంగపేట స్టేజ్ వద్ద ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. మండలంలోని ఈదులగట్టెపల్లికి చెందిన దాంసాని అశోక్‌రెడ్డి(36) అనే రైతు ద్విచక్రవాహనంపై కల్లెడకు వస్తుండగా రంగపేట వద్ద ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. మరో వాహనంపై ఉన్న ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలను నడపడం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. 2022లో మద్యం తాగి నడుపుతున్న 11,867 మందిని పోలీసులు తనిఖీల్లో పట్టుకున్నారు. వీరికి కోర్టు జరిమానా విధించింది. మద్యం తాగి వాహనాలు నడపడంతో వీరేకాకుండా పాదచారులు, ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. 500 మీటర్ల రోడ్డు పరిధిలో ఏడాదికి సగటున ఒకటి అంతకంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే వాటిని బ్లాక్ స్పాట్లు గా నిర్ధారిస్తారు. రోడ్డు, భవనాల శాఖ, రవాణా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అధిక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించారు.

# తనిఖీలపై దృష్టి.. జరిమానాలు జాస్తి



ఆసిఫాబాద్: జిల్లాలో వాహన పన్నుల వసూళ్లపై రవాణాశాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. చాలామంది వాహనదారులు పన్నులు చెల్లించకుండానే రోడ్లపై తిరుగుతున్నారు. ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించేలా అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. పట్టుబడిన వాహనాలకు 200 శాతం జరిమానా విధిస్తుండటంతో యజమానులు లబోదిబోమంటున్నారు. వాణిజ్యపరంగా వాడే ప్రతి వాహనానికి మూడు నెలలకోసారి రోడ్డు ట్యాక్స్(పన్ను) చెల్లించాలి. ఇవే కాకుండా ఫిట్‌నెస్, హరితపన్ను ఇలా వివిధ రకాల ట్యాక్సులు ఉంటాయి. కరోనా సమయంలో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులకు పన్నులు చెల్లించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. రవాణా అధికారులు సైతం పెద్దగా పట్టించుకోకపోవడంతో తనిఖీలు చేయలేదు. సాధారణ పరిస్థితులు నెలకొన్నా.. చాలామంది పన్నులు చెల్లించకుండా తిప్పుతున్నారు. దీంతో అవి భారీగా పెరిగి.. వాహనదారులకు భారంగా మారాయి. లక్ష్యాల సాధన కోసం రవాణా అధికారులు రంగంలోకి దిగారు. సుమారు 8 నుంచి 10 మంది ఎంవీఐ, ఏఎంవీఐలు అన్ని మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనాలను పట్టుకొని సీజ్ చేస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 165 కేసులు నమోదు చేసి రూ.9,16,215 బకాయిలు వసూలు చేశారు. జిల్లాలో వాణిజ్యపరంగా తిప్పుతున్న అన్నిరకాల వాహనాల్లో 2669 పన్నులు చెల్లించకుండా తిరుగుతున్నట్లు రవాణా అధికారులు గుర్తించారు. వాటిపై రూ.1.74 కోట్లు పన్ను బకాయిలు ఉన్నాయి. రవాణా అధికారులు మండలాల్లో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. వాహనదారుడు స్వచ్ఛందంగా వచ్చి చెల్లిస్తే.. బకాయితో పాటు 50శాతం కడితే సరిపోతుంది. రూ.వెయ్యి పన్ను బకాయి ఉంది. స్వచ్ఛందంగా చెల్లిస్తే రూ.1500 కట్టాలి. అదే అధికారుల తనిఖీల్లో పట్టుబడితే రూ.మూడు వేలు (200 శాతం పెనాల్టీ) చెల్లించాల్సి వస్తుంది. పన్ను పెండింగ్‌లతో బీమా పరిహారం పొందడంలోనూ ఇబ్బందులు తప్పవు. వాహనానికి బీమా గడువు ఉన్నా.. పన్ను బకాయి ఉండి అది ప్రమాదానికి గురైతే పెద్ద మొత్తంలో కాకుండా రూ.లక్షలోపు వరకు మాత్రమే పరిహారం పొందే అవకాశం ఉంటుంది. అంతకుమించి ఉంటే నష్టపోవాల్సి వస్తుంది. అధికారులకు చిక్కకుండా కొన్ని రోజులు ప్రయత్నం చేసినా.. అది ఏనాటికైనా మనకే ఇబ్బందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# నిరంతర సేవలు... జాతీయ స్థాయి గుర్తింపు

కోనరావుపేట: వైద్యులు, సిబ్బంది నిరంతర శ్రమకు ఫలితం దక్కింది. సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. దీంతో జిల్లా యంత్రాంగం నుంచి మన్ననలు పొందారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో పాటు రోగులకు నాణ్యతా ప్రమాణాలతో 24 గంటలూ వైద్యం అందించేందుకు కేంద్రం ప్రభుత్వం ఎన్‌క్వాస్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇందులో కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం 90 శాతం మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలోని కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్)కు ఎంపికయ్యే విధంగా జిల్లా అధికారుల దగ్గర నుంచి సిబ్బంది వరకు అంతా శ్రమించారు. గత ఆరు నెలలుగా జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందిస్తూ వచ్చారు. కలెక్టర్ అనురాగ్ జయంతి తరచూ పర్యవేక్షిస్తూ సలహాలు, సూచనలు చేశారు. కలెక్టర్ మార్గదర్శకాలకు అనుగుణంగా వైద్యులు, సిబ్బంది మౌలిక వసతుల కల్పనకు, నాణ్యతా ప్రమాణాలతో కూడిన సేవలను రోగులు, గర్భిణులు, చిన్నారులకు అందించటానికి నిరంతరం కృషి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలు, ఆసుపత్రి శుభ్రత, తాగు నీటి సరఫరా, నిరంతర విద్యుత్తు, ఫర్నిచర్, ఆరోగ్య కేంద్రంలో అందించే సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే చార్టులను గోడలపై ప్రదర్శించారు. గ్రామాల వారీగా గర్భిణుల గుర్తింపు దగ్గర నుంచి కాన్పు జరిగే వరకు ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు నిరంతరం వారికి సేవలు అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గత డిసెంబర్ 26, 27 తేదీల్లో కేంద్ర బృందం సందర్శించింది. పలు విభాగాల్లో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీసింది. ఓపీ, ఇన్‌పేషెంట్, కాన్పులు, మందుల నిల్వల రికార్డు, ఆసుపత్రి, పరిసరాల




పరిశుభ్రత, ఔషధ మొక్కల పెంపకం, 8 ఆరోగ్య ఉప కేంద్రాల్లో కేంద్రం అమలు చేస్తున్న 14 జాతీయ కార్యక్రమాలు, మలేరియా, కుష్ఠు, క్షయ, నులిపురుగుల నివారణ, బోదకాలు, హెచ్‌ఐవీ, మాతాశిశు సంరక్షణ, పొగాకు నిషేధం, అసంక్రమిత వ్యాధుల నివారణ, చెవుడు, అంధత్వం, మానసిక రోగం గుర్తింపు, చిన్నారులకు టీకాల పంపిణీతో 54 రకాల పరీక్షలకు సంబంధించిన రోగుల సేవలు, రికార్డులు సాధారణ పర్యవేక్షణపై విడివిడిగా సర్వే చేశారు. సేవలపై వైద్య సిబ్బందికి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కేంద్ర వైద్య బృందం నిర్వహించిన సర్వేలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 90 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. దీంతో మూడేళ్ల పాటు ఆసుపత్రి అభివృద్ధికి అదనంగా నిధులు రానున్నాయి.

# దండిగా దిగుబడి.. కొనుగోళ్లు లేవండి


అలంపూర్: ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతన్నలకు దిగుబడి అధికంగా రావడంతో ఆనందపడు తున్నా.. ఆ పంటను అమ్ముకునేందుకు అవస్థలు ఎదురవుతున్నాయి. కొనుగోలు కేంద్రాల్లో 5 ఎకరాలకు మాత్రమే అనుమతి ఇవ్వడంతో రైతులు అవస్థలు ఎదురవుతున్నాయి. జిల్లాలో దాదాపు 15 వేల ఎకరాల్లో పప్పుశనగ సాగు చేశారు. ప్రస్తుతం సంబంధిత ప్రాథమిక సహకార కేంద్రాల్లో పప్పుశనగ కొనుగోళ్లు చేసేందుకు ప్రభుత్వం అనుమతి కల్పించింది. జిల్లాలో 8 కేంద్రాల్లో కొనుగోలు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారులు వెల్లడించారు. అయితే రైతుల నుంచి ఎకరాకు కేవలం 5 క్వింటాళ్లు పప్పుశనగ మాత్రమే కొనుగోలు చేయాలని, 5 ఎకరాల వరకు మాత్రమే పరిమితి విధించారు. కేవలం 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు అధికారులు నిబంధన పెట్టడంతో రైతులకు సమస్యగా మారింది. సాగులో 25 శాతం మాత్రమే కొనుగోలు.. : ప్రస్తుతం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.5,335 ప్రకారం కొనుగోలు



చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటా రూ.4,500 వరకు ఉంది. ఈ ఏడాది రైతులకు పప్పుశనగ దిగుబడి ఎకరాకు దాదాపు 9 నుంచి 11 క్వింటాళ్ల వరకు వచ్చింది. కానీ ప్రభుత్వం కొనుగోలు చేసేది అయిదు క్వింటాళ్లు కావడంతో మిగతా పప్పుశనగ ఎక్కడ అమ్ముకోవాలో దిక్కు తెలియని పరిస్థితి అన్నదాతలకు నెలకొంది.

# కోతుల హల్‌చల్‌తో భయాందోళన

కల్వకుర్తి:వెల్దండతో పాటు చెర్కూర్, కుప్పగండ్ల, పెద్దాపూర్, తదితర గ్రామాల్లో రోజురోజుకు వానరాలు స్వైరవిహారం చేస్తూ భయాందోళన కలిగిస్తున్నాయి. గుట్టల్లో, శివారు పొలాల్లో ఉండే కోతులకు ఆహారం దొరక్కపోవడంతో గ్రామాల్లోకి చేరుకొని ఇళ్లలోకి చొరబడుతున్నాయి. పిల్లలు, మహిళలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నాయి. వెల్దండలో గుంపులుగా సంచరిస్తుండటంతో పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కోతులు పట్టేవారిని పిలిపించి రెండేళ్ల క్రితం రూ.3లక్షల మేర ఖర్చు చేసి పట్టుకొని నల్లమల్ల అడవుల్లో వదిలారు. కోతులు పట్టేవారిని నుంచి తప్పించుకున్న నాలుగైదు కోతులతో వాటి సంతతి మ ళ్లీ గణనీయంగా పెరిగింది. ప్రజలపై నిత్యం దాడులకు పాల్పడుతున్నాయి. గ్రామాల్లోని ఇళ్లతోపాటు కోతులు పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, వసతిగృహాలు, ప్రభుత్వ కార్యాలయలు, బస్టాండ్ ప్రాంతాల్లో తిష్ఠ వేస్తూ బీభత్సం సృష్టిస్తూ గాయపరుస్తున్నాయి. దీంతో కొందరు ఆసుపత్రి పాలైన ఘటనలున్నాయి. ఇళ్లలో కనీసం పూలు, పండ్ల మొక్కలు పెంచుకోలేని పరిస్థితి నెలకొంది. పొలాల్లో, పెరట్లో కూరగాయలు పండించుకోలేక పోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు వెళ్లేంత వరకు తలుపులు వేసుకుని ఇళ్లు, తరగతి గదుల్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితులు దాపురించాయి. ప్రతి రోజు కొందరు టపాసులు పేల్చుతూ కోతులను పంపిస్తున్నారు. ఒక్కో కోతిని పట్టుకోవాలంటే రూ.300 వరకు ఖర్చు అవుతోంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే పంచాయతీల్లో నిధుల్లేవని కోతులు పట్టేందుకు ఎక్కడ నుంచి నుంచి డబ్బులు తేవాలంటూ ప్రజాప్రతినిధులు చేతులెత్తేస్తున్నారు.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**